# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
14-7-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 112

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## కరువు పరిస్థితులపై ప్రశ్నించినా బూతులేనా



### సైకో తీరుగా సిఎం రేవంత్ వ్యవహారం

- రేవంత్ భాషపై డిజిపి కేసు నమోదు చేయాలి
- కెసిఆర్ పథకాలను పక్కన పెట్టింది నిజం కాదా
- నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్ రావు

- మిగతా 2వ పేజీలో



భోగాపురం ఎయిర్‌పోర్టుకు

## శుభవార్త

### ఇమ్మిగ్రేషన్ పరిధిలోకి ఎయిర్‌పోర్టు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్-2025' పరిధిలోకి భోగాపురం

- మిగతా 2వ పేజీలో

## నరహంతకుడి ఆత్మహత్య

- పురుగుల మందు తాగిన షాబాద్ హంతకుడు
- వ్యవసాయ పొలంలో మృతదేహం లభ్యం
- ఆరు హత్యలకు ముందు నిందితుడు సెల్ఫీ వీడియో,
- సూసైడ్ నోట్.. స్వాధీనం చేసుకున్న పోలీసులు
- అమ్మాయి కుటుంబం వల్లే తనకీ దుస్థితి వచ్చిందని,
- జీవితంపై విరక్తి చెందానని రాజ్ కుమార్ వెల్లడి



**రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఆరు హత్యల కేసు నిందితుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడు. మైనర్ బాలిక, భార్యాపిల్లలతో సహా ఆరుగురిని దారుణంగా చంపిన ఉన్మాది పురుగుల మందు తాగి బలవన్మరణం చెందాడు.**

సోమవారం రంగారెడ్డి జిల్లాలోని పెంజర్ల గ్రామంలో ఓ వ్యవసాయ పొలంలో రాజ్‌కుమార్ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతదేహం పక్కన పురుగుల మందు డబ్బా పడి ఉంది. ఓ వెంచర్‌కు ఆనుకుని ఉన్న పొలంలో మృతదేహం పడి ఉందంటూ స్థానికులు డయల్ 100కు ఫోన చేసి చెప్పారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని మృతుణ్ని రాజ్‌కుమార్‌గా గుర్తించారు. అతని అన్నను కూడా

- మిగతా 2వ పేజీలో



### సిఎం రేవంత్ దిగజారుడు భాష

- బూతుపురాణాలు సరికాదు
- ఎంపి ఈటెల రాజేందర్ హితవు



2లో

## ఇక హర్మూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం..

- కానీ మాకు డబ్బులివ్వాలి: ట్రంప్
- హర్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నామన్న ట్రంప్
- ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇరాన్ డ్రోన్లు పంపుతోందని ఆరోపణ
- ఇరాన్‌పై రాత్రి సైనిక దాడులు చేశామని వెల్లడి
- జలసంధి భద్రతకు ఇతర దేశాలు డబ్బు చెల్లించాలని డిమాండ్





## సాధ్యమైనంత మేర గోదావరి జలాల వినియోగం

### మేడిగడ్డ వద్ద గేట్లు మూసివేస్తే బ్యారేజ్‌కు ప్రమాదం

### నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక మేరకు నడుచుకుంటున్నాం

**సమ్మక్క ప్రాజెక్టును సందర్శించిన మంత్రులు**

రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జలాలను సాధ్యమైనంత మేర వినియోగించుకోవాలని నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సమక్క బ్యారేజ్‌లో గేట్లు మూసివేయడం వల్ల 71 మీటర్ల ఎత్తులో నీటి నిల్వలు ఉన్నాయని, అందువల్ల దేవాదుల ప్రాజెక్టు ద్వారా 7 మోటార్లతో నీటిని ఎత్తిపోస్తున్నామని చెప్పారు.

**ములుగు,(క్రైమ్ మిర్రర్):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమక్క సాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సమక్క బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రులు గోదావరి

- మిగతా 2వ పేజీలో



ఎల్-నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు

## ప్రభుత్వం సన్నద్ధం

### మూడు దశల ముందస్తు కార్యాచరణ

- ఇక్రిశాట్‌లో శాస్త్రవేత్తలతో మంత్రి తుమ్మల ఉన్నతస్థాయి సమీక్ష
- కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండాలి
- వాతావరణ, భూగర్బజలాలు, నీటిలభ్యత పరిస్థితులపై బులెటిన్ విడుదల
- 'రైతు నేస్తం' కార్యక్రమంలో ఎల్-నినోపై రైతులకు ప్రత్యేక అవగాహన

## కేంద్ర సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

- పార్లమెంటులో వివిధ సమస్యలపై ప్రస్తావించాలి
- మెట్రో, ట్రిపుల్ ఆర్ తదితర అంశాలపై అనుమతులు రాబట్టాలి
- ఎంపీలతో ప్రజాభవన్‌లో సిఎం రేవంత్ భేటీ
- ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరు
- సమావేశంలో సలహాదారు జితేందర్ రెడ్డి, ఎంపీలు హాజరు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారం ఉంటేనే తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించగలం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సి ఉందన్నారు. హైదరాబాద్ కు ఎఐఎ ను తీసుకురావాలి. ఇందుకు బీజేపీ ఎంపీలు చొరవ చూపాలన్నారు. మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం.



2లో

## పోలవరం పూర్తికి డెడ్‌లైన్ ఫిక్స్

- 2027 మార్చికి జాతికి అంకితం చేస్తామన్న సీఎం చంద్రబాబు
- పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు
- అధికారులతో సమీక్ష... మీడియా సమావేశం
- వచ్చే ఏడాది ఆగస్టు 14న విశాఖకు గోదావరి జలాలు అందిస్తామని కీలక ప్రకటన
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో డయాఫ్రామ్ వాల్ దెబ్బతిన్నదని, పనులు కుంటుపడ్డాయని విమర్శ
- ప్రస్తుతం పనులు 89 శాతానికి చేరుకున్నాయని, వేగంగా పూర్తి చేస్తున్నామని వెల్లడి
- సెప్టెంబర్ 1న వెలిగొండ ప్రాజెక్టును కూడా ప్రారంభిస్తామని స్పష్టం

ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి

2లో

# నరహంతకుడి ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికి రప్పించి నిర్ధారించారు. మృతదేహం జేబులో నాలుగు పేజీల సూసైడ్ నోట్ ను, అతని సెల్ ఫోన్ లో రాజ్ కుమార్ తీసుకున్న సెల్ఫీ వీడియోను పోలీసులు గుర్తించారు. ఆ వీడియోను రాజ్ కుమార్ హత్యలు చేసేముందు రికార్డు చేసినట్లు నిర్ధారించారు. ఇందులో తాను సెల్ఫీ వీడియోలో, సూసైడ్ నోట్‌లో.. తాను మైనర్ బాలిక కుటుంబాన్ని నమ్మి పోసపోయానని, చేతులారా జీవితాన్ని నాశనం చేసుకున్నానని రాజ్‌కుమార్ పేర్కొన్నాడు. తనను, నా కుటుంబాన్ని ఆ అమ్మాయి అన్ని విధాలా వాడుకుని వదిలేసిందని తెలిపాడు. చివరికి తనపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారని పేర్కొన్నాడు. దీంతో తాను జీవితంపై విరక్తి చెంది హత్యలకు పాల్పడుతున్నానని తెలిపాడు. పరిస్థితి ఇంతదూరం రావడానికి బాలిక తల్లి, నానమ్మతోపాటు మరో నలుగురు బంధువులు కారణమని పేర్కొన్నాడు. తాము చనిపోతే వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. దీంతో ఆ నలుగురిని కూడా రాజ్‌కుమార్ చంపాలని చూశాడేమోనన్న అనుమానాలు కలుగుతున్నాయి. అందుకే అతడు ఎక్కువ దూరం పారిపోకుండా, పోలీసులకు చిక్కకుండా మూడు



రోజులపాటు ఆ ప్రాంతంలోనే సంచరించి ఉంటాడని అనుమానిస్తున్నారు. అంత్యక్రియలకు నిరాకరించిన కుటుంబ సభ్యులు..

రాజ్‌కుమార్ మృతదేహన్ని పోస్టుమార్టం కోసం పోలీసులు సోమవారం సాయంత్రం చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ భారీ బందోబస్తు మధ్య పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం అంత్యక్రయలు ఎక్కడ చేయాలన్న సమస్య ఎదురైంది. మృతుని తల్లిదండ్రులు, సోదరుడు తమ గ్రామానికి మృతదేహన్ని తీసుకరావద్దన్నారు. వారికి కొందరు గ్రామస్తులు సైతం మద్దతు తెలిపారు. దీంతో చేవెళ్లలోని స్మశాన వాటిలోనే దహనం చేశారు. ఇక రాజ్‌కుమార్ చేతిలో హత్యకు గురైన మైనర్ బాలిక కుటుంబ సభ్యులకు సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యల కలిసి మైనర్ మాలిక సోదరి, దివ్యాంగురాలు మేఘనకు రూ.10 లక్షల చెక్కును అందజేశారు.

## ఇక హర్మూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం..

అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర పరిణామాలకు దారితీసే విధంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. కీలకమైన హర్మూజ్ జలసంధిని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందని, ఇకపై దాని భద్రతను శాశ్వతంగా పర్యవేక్షిస్తుందని సోమవారం స్పష్టం చేశారు. ఇరాన్ ఒక సైనిక ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఈ వ్యూహాత్మక జలమార్గంలోకి డ్రోన్లను పంపడమే ఇందుకు కారణమని ఆయన ఆరోపించారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, “మేం హర్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నాం. ఇక వాళ్ల దగ్గర ఏమీ లేదు” అని వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు చెందిన సైనిక ఆస్తులే లక్ష్యంగా నిన్న రాత్రి అమెరికా దాడులు చేసిందని, డ్రోన్ల కార్యకలాపాలు కొనసాగితే ఇలాంటి దాడులు మరిన్ని ఉంటాయని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. “నిన్న రాత్రి వారిపై తీవ్రంగా దాడులు చేశాం. వాళ్లు డ్రోన్ పంపిన ప్రతిసారీ మేం గట్టిగా బదులిస్తాం. వారి యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ గన్‌తో సహా చాలా పరికరాలు ధ్వంసమయ్యాయి” అని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌తో సుదీర్ఘ చర్చల అనంతరం ఒక ఒప్పందం కుదిరిందని, అయితే చివరి నిమిషంలో ఇరాన్ ప్రతినిధులు మార్పులు కోరడంతో అది విఫలమైందని ట్రంప్ వెల్లడించారు. “మా మధ్య ఒక డీల్ కుదిరింది. 11 గంటల సమావేశం తర్వాత వాళ్లు అన్నింటికీ ఒప్పుకున్నారు. కానీ తర్వాత ఫోన్ చేసి మార్పులు కోరారు. అందుకే మేం ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టాం” అని వివరించారు. ఇకపై హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికానే తీసుకుంటుందని, అవసరమైతే తామే దాన్ని నడిపిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. “ఈ జలసంధికి మేం సంరక్షకులుగా మారతాం” అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ భద్రతను ఉచితంగా అందించబోమని, ఈ మార్గం ద్వారా లబ్ధి పొందుతున్న సంపన్న దేశాలు అమెరికాకు అందుకు అయ్యే ఖర్చును చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. “మా సైనికులను ప్రమాదంలోకి నెట్టి భద్రత కల్పిస్తున్నందుకు మాకు డబ్బు చెల్లించాలి” అని ట్రంప్ స్పష్టం చేశారు. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే హర్మూజ్ జలసంధి, ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైనది. గల్ఫ్ దేశాల నుంచి భారత్ సహా ఇతర ఆసియా దేశాలకు చమురు, గ్యాస్ ఎగుమతులు ఈ మార్గం గుండానే జరుగుతాయి.

## సీఎం రేవంత్ దిగజారుడు భాష

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర చరిత్రలో అత్యంత దిగజారుడు భాష మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి ఒక్కడేనని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. గత కొద్ది రోజులుగా ప్రతిపక్షాలను అందునా బీఆర్ఎస్ లక్ష్యంగా బూతు పురాణం అందుకుంటున్న సీఎం తీరుపై ఆయన స్పందించారు. కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద నీళ్లు 94 మీటర్లు లేకున్నా కేవలం రూ.2 కోట్లతో కాఫర్ డ్యామ్ నిర్మించి నీళ్లు లిఫ్ట్ చేయొచ్చు. అది వదిలేసి సలహాలు ఇస్తున్న ఇంజినీర్లను తిట్టడం, బీఆర్ఎస్ నాయకుల రక్తం చిందిస్తా అనడం మూర్ఖత్వమన్నారు. రేవంత్ రెడ్డి నాకు ఎన్‌డీఎస్ఏ చెప్తేనే ప్రాజెక్టుల్లో నీళ్లు నింపుతా అని అజ్ఞానంతో మాట్లాడుతున్నాడు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పిల్లర్లు ఎక్కడా కుంగిపోలేదని, ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ ప్రకారం అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు గ్రౌటింగ్ కూడా చేశారన్నారు. ఎల్ నినో ప్రభావం ఉన్నందున అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నీళ్ళు నింపుతామని రేవంత్ రెడ్డి ఎన్‌డీఎస్ఏ దగ్గరికి వెళ్ళి అడిగాడా? అని నిలదీశారు. ఇప్పటికైనా భేషజాలకు పోకుండా కాళేశ్వరం జలాలతో ప్రాజెక్టులను నింపి రైతులను ఆదుకోవాలని హితవు పలికారు.

### భోగాపురం ఎయిర్‌పోర్టుకు శుభవార్త

ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుని తీసుకొచ్చింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ అధికారిక గెజెట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో భోగాపురం నుంచి నేరుగా అంతర్జాతీయ విమానాల రాకపోకలకు చట్టపరమైన మార్గం సుగమమైంది. కేంద్ర హోంశాఖ ఉత్తర్వుల ప్రకారం కేటగిరీ-1 విమానాశ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానాన్ని దక్కించుకుంది. ఈ గుర్తింపుతో విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్, విదేశీయుల ప్రవేశ, నిష్క్రమణకు సంబంధించిన అన్ని పక్రియలను అధికారికంగా నిర్వహించే అవకాశం కలిగింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత విదేశాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారనుంది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభం కానున్నాయి. అలాగే పర్యాటకం, ఐటీ, పారిశ్రామిక రంగాలతో పాటు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లోనూ ఈ నిర్ణయం కీలక పాత్ర పోషించనుందని అధికారులు భావిస్తున్నారు.

## కేంద్ర సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

మెట్రో విస్తరణకు సంబంధించి రుణాల పక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. ఆర్ఆర్ఆర్ భూసేకరణ ఒక కొలిక్కి వచ్చింది.. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని దాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉందన్నారు. మూసీ పునరుజ్జీవానికి సంబంధించి కేంద్రం నుంచి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కోసం అనుమతులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. సాగునీటికి సంబంధించి తుంగభద్ర గేట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఆర్ పాటిల్ తో చర్చించాం. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఇవ్వాల్సి ఉంది. డిండి-30 టీఎంసీలకు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు-90 టీఎంసీలకు ఔక్షఅ ఇవ్వాల్సి ఉంది. 120 టీఎంసీలకు కేంద్రం అనుమతులు వస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవచ్చు.గోదావరి, కావేరి నదుల అనుసంధానంతో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుంది. కేంద్రం సహకరిస్తే కేంద్రం సహకరించిందని మేం నిరభ్యంతరంగా చెబుతాం. కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ఒప్పుకునేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవని అన్నారు. తుమ్మిడిహట్టి, పోర్ట్ కనెక్టివిటీ, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్ పోర్ట్స్ కు సంబంధించిన అనుమతులు వీలైనంత త్వరగా పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. ఎంపిలతో భేటీలో రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. సమావేశంలో కాంగ్రెస్ ఎంపిలతో పాటు బిజెపి ఎంపిలు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## పోలవరం పూర్తికి డెడ్‌లైన్ ఫిక్స్

చంద్రబాబు స్పష్టం చేశారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, అనంతరం అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రాజెక్టు పురోగతి, ప్రభుత్వ లక్ష్యాలను ఆయన వెల్లడించారు. 2026 ఆగస్టు 14న, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఒకరోజు ముందు, ఎడమ ప్రధాన కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలను విడుదల చేసి చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుడతామని కీలక ప్రకటన చేశారు. అక్కడ తాను స్వయంగా జలహారతి ఇచ్చి గోదావరి జలాలకు స్వాగతం పలుకుతానని తెలిపారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 2019 నాటికి 72 శాతం పనులు తాము పూర్తి చేస్తే, ఆ తర్వాత ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు మాత్రమే జరిగాయని ఆరోపించారు. ప్రాజెక్టుపై కక్ష సాధింపు, ఏజెన్సీలను మార్చడం, పీపీఏ సూచనలను పెడచెవిన పెట్టడం వంటి చర్యల వల్ల ప్రాజెక్టు భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. ముఖ్యంగా, ఎగువ కాఫర్ డ్యామ్‌లో ఖాళీలు వదిలేయడం వల్ల వచ్చిన వరదలకు రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని, దీనిని గుర్తించడంలో గత ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.

## సాధ్యమైనంత మేర గోదావరి జలాల వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

జలాల వినియోగం, కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కన్నెపల్లి పంప్‌హౌస్ ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించే వారికి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. మేడిగడ్డ వద్ద గేట్లు మూసివేస్తే బ్యారేజ్‌కు ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారని, వారి సూచనలను పాటిస్తున్నామని తెలిపారు. పారే నీటినే ఎత్తుకునే అవకాశం ఉంటే మూడు బ్యారేజీలు ఎందుకు నిర్మించారో మాజీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ఆధారంగానే ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 22 రిజర్వాయర్ల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని వెల్లడించారు. సమక్క బ్యారేజ్‌లో నీటిని నిల్వ చేస్తే పంపింగ్ సులభమవుతుందని చెప్పారు.

## కరువు పరిస్థితులపై ప్రశ్నించినా బూతులేనా

(మొదటి పేజీ తరువాయి)

**సంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** కరువు పరిస్థితులపై విలేకర్లు ప్రశ్నిస్తే మీ పీకలు కోసి రక్తం చల్లితే వానలు పడతాయని మాట్లాడుతున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సైకో రాజ్ కుమార్‌కు ఏమైనా తేడా ఉందా..? ఒక ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన మాటేనా ఇదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. కోస్తాం, రక్తం చల్లుతాం అని హింసను ప్రేరేపించేలా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి మీద డీజీపీ ఎందుకు కేసు నమోదు చేయడం లేదన్నారు.. పోలీసులు కండ్లు మూసుకున్నారా? చట్టం సామాన్యుడికైనా, ముఖ్యమంత్రికైనా ఒక్కటే. రేవంత్ రెడ్డిపై తక్షణమే కేసు నమోదు చేయాలన్నారు. ఒక పక్క కరువు వస్తుంటే.. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వండయ్యా అని అడిగితే మీ పీకలు నొక్కుతా అంటున్నాడు. రిటైర్డ్ ఇంజనీర్లు మేడిగడ్డ లేకుండానే నీళ్లు లిఫ్ట్ చేయొచ్చని సలహా ఇస్తే వాళ్లను జైల్లో పెడతా అంటున్నాడు. ఇదా ఒక ముఖ్యమంత్రి చేయాల్సిన పని. రిపేర్లు చేస్తామని సింగూరు ప్రాజెక్టును ఖాళీ చేయించారు. తీరా వానాకాలం వచ్చినా 30 పైసల పని కూడా జరగలేదు. ఉన్న నీళ్లు వృధాగా పోయాయి, ఇప్పుడు తాగడానికి కూడా నీళ్లు లేకుండా చేశారన్నారు. ఎన్నికల ముందు ప్రతి గింజా కొంటాం, అన్నింటికీ బోనస్ ఇస్తాం అని ప్రగల్భాలు పలికారు. ఇప్పుడేమో కేంద్రం ఏది కొనుమంటే అదే కొంటాం, ఎంత కొనుమంటే అంతే కొంటాం అంటూ చేతులెత్తేశారని హరీశ్ రావు పేర్కొన్నారు. 20? ప్రభుత్వం కొంటే, మిగతా 80? రైతులు అడ్డికి పావుశేరు చొప్పున బయట అమ్ముకుని నష్టపోవాలా.. ఢిల్లీ చెప్పినట్లే వినడానికి ఆ ముఖ్యమంత్రి కుర్చీ ఎందుకు..? కేసీఆర్ హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు అది 8 గంటలకు పడిపోయింది. రుణమాఫీ పేరుతో దేవుళ్ల మీద ఒట్లు వేసి, తీరా గెలిచాక దేవుళ్లకే శఠగోపం పెట్టారు. కౌలు రైతులకు ఇస్తామన్న రైతుబంధు ఎగ్గొట్టారు. 30 నెలల్లో రైతులకు 19 వేల కోట్ల రూపాయల రైతుబంధు ఎగవేశారు. ఎల్ఐసీకి ప్రీమియం కట్టకుండా రైతుల బీమా ఆపేశారు. డబ్బులు లేవని చెప్పే రేవంత్ రెడ్డి.. తన మనవడి కోసం ఫుట్ బాల్ మ్యాచ్ పెట్టి వందల కోట్లు వృధా చేశాడు. ఇంట్లో పూరీలు చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు కానీ.. డబ్బులు లేవంటూనే మూసీ సుందరీకరణకు, ఫ్యూచర్ సిటీకి లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తున్నాడు. అందాల పోటీలకు వందల కోట్లు ఎక్కడివని హరీశ్ రావు ప్రశ్నించారు. బడులు తెరిచి నెల రోజులవుతున్నా పిల్లలకు పుస్తకాలు, యూనిఫామ్స్ రాలేదు. సీఎం కమిషన్ల కక్కుర్తికి ప్రభుత్వ, గురుకుల పాఠశాలల పిల్లలు అవస్థలు పడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు . 20 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ పెట్టి వారి బతుకులను ఆగం చేస్తున్నాడని హరీశ్ రావు ÷ర్ అయ్యారు. ఏ స్కీం ఆగలేదు అంటున్న రేవంత్ రెడ్డి.. గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ, కేసీఆర్ కిట్, రైతుబీమా అన్నీ బంద్ పెట్టాడు. కేసీఆర్ మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి నీళ్లు ఇస్తే.. నేడు నారాయణఖేడ్ లో మూడు రోజులకు ఒక్కసారి నల్లా వస్తోంది. నారాయణఖేడ్, ఆందోల్ ప్రజల సాగునీటి కోసం కేసీఆర్ గారు 'సంగమేశ్వర ? బసవేశ్వర' ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తే, రేవంత్ రెడ్డి ఆ పనులను బంద్ పెట్టించాడు. మూసీ ముద్దు ? బసవేశ్వర వద్దా రేవంత్ రెడ్డి. ఈ జిల్లా మంత్రి ఏం చేస్తున్నట్టు..? ఇక్కడి ఎమ్మెల్యే ఎందుకు అడగటం లేదని ప్రశ్నించారు. బసవేశ్వరుని స్ఫూర్తితో త్వరలోనే భారీ పాదయాత్రకు శ్రీకారం చుడుతున్నామన్నారు హరీశ్ రావు. నారాయణఖేడ్ లోని బసవేశ్వర విగ్రహం నుండి సంగమేశ్వర ప్రాజెక్టు వరకు పెద్ద ఎత్తున పాదయాత్ర చేసి ప్రభుత్వాన్ని నిలదీస్తాం.

## ఎల్-నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సన్నద్ధం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎల్-నినో ప్రభావాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేలా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ లో భారత వాతావరణ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మి÷-లలెట్స్ రీసెర్చ్, సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధరంగ ఉన్నతాధికారులతో మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మూడు దశల కంటింజెన్సీ ప్రణాళికలను ఈ సమావేశంలో సమగ్రంగా పరిశీలించి, శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచనలకు అనుగుణంగా తుది కార్యాచరణపై మంత్రి చర్చించారు. ముందుగా వివిధ ఇన్స్టిట్యూషన్స్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు ఎల్-నినో పరిస్థితులను తట్టుకునేవిధంగా వారు వారు సిద్ధం చేసిన కార్యచరణను మంత్రికి తెలియచేశారు. ముఖ్యంగా కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా తట్టుకొనే పంటలు మరియు రకాలు, ఇప్పటికే సాగు చేసిన పంటలలో తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక సమర్పించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శాస్త్రవేత్తలు సూచించిన ప్రతి యాజమాన్య చర్యను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసి, జిల్లాల్లో అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అనుబంధరంగ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. తరువాత మాట్లాడిన వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎల్-నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యమవడం వంటి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని జూలై 15, జూలై 30, ఆగస్టు 15 తేదీలను ప్రాతిపదికగా తీసుకుని మూడు దశల్లో రాష్ట్రవ్యాప్త కంటింజెన్సీ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా జిల్లా వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసినట్లు చెప్పారు. జూలై 15 వరకు వర్షాలు ఆలస్యమైతే 16.30 లక్షల క్వింటాళ్ల విత్తనాలు, జూలై 30 వరకు ఆలస్యమైతే 13.82 లక్షల క్వింటాళ్లు, ఆగస్టు 15 వరకు వర్షాభావ పరిస్థితులు కొనసాగితే 12.70 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయని అంచనా వేసి ముందుగానే అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వర్షాభావ జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సంయుక్తంగా పరిస్థితులను సమీక్షిస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాల్సిందిగా సూచించారు. శాస్త్రీయ విధానాలతో ఎల్-నినోను ఎదుర్కోవాలని, దీనికి సంబంధించి రాష్ట్రంలో విధానాన్ని అమలు చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణ ప్రణాళిక, పొలంలోనే నేల తేమ సంరక్షణ చర్యలు, పంటల వైవిధ్యీకరణ వంటి శాస్త్రీయ విధానాలను అమలు చేయాలని ఆదేశించారు. వాతావరణ, భూగర్భజలాలు, నీటిలభ్యత పరిస్థితులపై మండలాల వారీగా వారపు బులెటిన్ విడుదల చేయనున్నారు. ఎల్-నినో పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవాలంటే వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని మంత్రి తుమ్మల అన్నారు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖ, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలు సమన్వయంతో ప్రతి వారం మండలాల వారీగా సమగ్ర వ్యవసాయ-వాతావరణ బులెటిన్ విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల లభ్యత, సాగునీటి పరిస్థితి, విద్యుత్ సరఫరా, పంటల స్థితి, రైతులు చేపట్టాల్సిన యాజమాన్య చర్యలతో పాటు నీటిపారుదల శాఖ ప్రాజెక్టుల క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో ఈ నెల, వచ్చే నెలకు సంబంధించిన వాతావరణ అంచనాలను విశ్లేషించి, ఆయా ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉండే నీటి నిల్వలు, ఖచ్చితమైన అంచనాలను కూడా బులెటిన్‌లో పొందుపరచాలని మంత్రి స్పష్టం చేశారు.

# ఢిల్లీ--హైదరాబాద్ ఎండీఎంఏ డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

## పంజాబ్‌కు చెందిన అంతర్రాష్ట్ర పెడ్లర్ అరెస్ట్.. .రూ.5 లక్షల విలువైన 50 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం



ఎల్బీనగర్, జూలై 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు ఎండీఎంఏ (మిథైలిన్ – డయాక్సి – మెత్ – యాంఫిటమైన్) మాదకద్రవ్యాన్ని అక్రమంగా రవాణా చేసి విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠాను మల్కాజిగిరి పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్‌వోటీ), ఎల్‌బీ నగర్ పోలీసులతో కలిసి ఛేదించింది. ఈ కేసులో పంజాబ్‌కు చెందిన అతుల్ శర్మ (33)ను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి రూ.5 లక్షల విలువైన 50 గ్రాముల ఎండీఎంఏ, ఒక మొబైల్ ఫోన్, రెండు సిమ్ కార్డులు, ఆధార్ కార్డును స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం ఉదయం ఎల్‌బీ నగర్ ఎక్స్‌రోడ్స్ వద్ద తనిఖీలు నిర్వహించగా, అనుమానాస్పదంగా సంచరిస్తున్న అతుల్ శర్మను అదుపులోకి తీసుకున్నారు. అతని బ్యాగ్‌ను తనిఖీ చేయగా 50 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ లభ్యమైంది.విచారణలో ఢిల్లీలోని నవాడా మెట్రో స్టేషన్ సమీపంలో నోమన్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడినట్లు నిందితుడు వెల్లడించాడు. నోమన్ విదేశీయుల నుంచి ఎండీఎంఏ సేకరించి, హైదరాబాద్‌లో విక్రయించేందుకు తనను వినియోగిస్తున్నట్లు తెలిపాడు. వారం రోజుల క్రితం ఎల్‌బీ నగర్‌కు చెందిన అల్ఫాజ్‌కు 2 గ్రాముల ఎండీఎంఏ అందజేసినట్లు, అదే వ్యక్తికి మళ్లీ 50 గ్రాములు సరఫరా చేసేందుకు హైదరాబాద్‌కు వచ్చిన సమయంలో పోలీసులకు చిక్కినట్లు అతుల్ శర్మ ఒప్పుకున్నాడు.ఈ కేసులో పరారీలో ఉన్న నోమన్, డ్రగ్ స్వీకర్త అల్ఫాజ్‌తో పాటు ఈ అక్రమ రవాణా ముఠాకు సంబంధించిన ఇతర నిందితుల కోసం గాలింపు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఏడాది ఇప్పటివరకు మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద 56 కేసులు నమోదు చేసి, 105 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. భారీ మొత్తంలో గంజాయి, నల్లమందు, హషీష్ ఆయిల్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.డ్రగ్స్ రవాణా, విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ అరెస్టులు మల్కాజ్గిరి పోలీస్ కమిష్నర్ బి.సుమతి ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణ లో,ఎల్బీనగర్ డీసీపీ బి.అనురాధ ఐపీఎస్,ఎస్ ఓ టీ డీసీపీ కె.మనోహర్,అదనపు డీసీపీ షకీర్ హుస్సేన్,ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ కె.వినోదకుమార్,ఎస్ ఓ టీ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి,ఎస్ ఓ టీ మరియు ఎల్బీనగర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్. ఎమ్. ఎ వ్యాధి గ్రస్తుల చిన్నారులను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయి బాధ్యత తీసుకోవాలి



కోదాడ జూలై 13 ( క్రైమ్ మిర్రర్ ) కోదాడ లో మహా సంకల్ప పాదయాత్ర తో కోదాడ చేరుకున్న పవన్ కళ్యాణ్ పార్టీ వీరాభిమాని లక్కీ మహారాజ్ కు అభినందనలు తెలిపిన కోదాడ జనసైనికులు తదనంతరం లక్కీ మహారాజ్ చిలుకూరు గ్రామంలో ఇటీవలే హార్ట్ స్ట్రోక్ తో మరణించిన కస్తూరి సురేష్ చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించి సురేష్ కుటుంబాన్ని పరామర్శించి తమ పరిస్థితులను పవన్ కళ్యాణ్ వద్దకు తెలియజేసే ప్రయత్నం చేస్తానని అన్నారు. తదనంతరం కోదాడ రంగా థియేటర్ చౌరస్తా వద్ద ఉన్న వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు పలికారు ఈ సందర్భంగా లక్కీ మహారాజ్ మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా మహబూబ్నగర్ మండల్ పోతన్ పల్లి గ్రామం నుండి జులై 05 వ తేదీ రోజునుండి జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి టెంపుల్ నందు దర్శనం చేసుకుని హైదరాబాద్ నుండి మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ కి పాదయాత్ర చేపట్టినట్లు.ఆయన తెలియజేశారు దేశంలో ఎస్ఎంఏ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఉచిత వైద్యం అందించాలని పార్టీలకు అతీతంగా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు మీడియా తో తెలిపారు సమాజానికి ఎస్ఎంఏ వ్యాధి భవిష్యత్తులో వ్యాప్తి చెందకుండా ఎవరికి రాకుండా ముందగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నా ఈ సేవ పూరితపు ఆలోచన సమాజానికి మేలు జరిగేలా ఉండాలనే ఉద్దేశంతో ప్రజల్లోకి చేరే విధంగా సంకల్ప పాదయాత్రను చేపట్టినట్లు ఇట్టి తన ప్రయత్నాన్ని దేశ ప్రధాన ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి చేరేలా సామాజిక నేపథ్యంతో కొనసాగుతున్న అంశాన్ని చేరవేలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో జనసేన కంటెంట్ అభ్యర్థులు రాయల సతీష్, మాగి కళ్యాణ్ మారోజు తిరుమలచారి శెట్టి సూర్యప్రకాశ్ నాయుడు సంధ్య నాయుడు పలువురు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ నగర్‌లో మాస శివరాత్రి వేడుకలు



### భక్తిశ్రద్ధలతో శివారాధన, అన్నాభిషేకం

బాలానగర్, జూలై 13 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో ప్రతిష్ఠింపబడిన శ్రీ శ్రీ లక్ష్మీ విజయ గణపతి సహిత ఉమామహేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం చతుర్దశి సోమవారం, మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అత్యంత వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం భక్తులతో కిక్కిరిసిపోగా, శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. సాయంకాల ప్రదోష కాలంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పరమేశ్వరునికి విశేష శివారాధన, అన్నాబిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సుగంధభరితమైన పుష్పాలతో స్వామివారిని అద్భుతంగా అలంకరించగా, ఆ దివ్య అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శివపార్వతుల దివ్య దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భక్తులకు మాస శివరాత్రి, ప్రదోష పూజల విశిష్టతను వివరించారు. భక్తితో శివారాధన చేసిన వారికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, కుటుంబ సౌఖ్యం, సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. శివునికి అన్నాభిషేకం చేయడం అత్యంత పుణ్యప్రదమైన సేవగా భావిస్తారని, ఈ సేవ ద్వారా అన్నదాత సుఖీభవ అనే దైవానుగ్రహం లభిస్తుందని వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు పొందారు. భక్తుల "ఓం నమః శివాయ" నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. మాస శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో సాగి, నవజీవన్ నగర్ ప్రాంతంలో భక్తి భావాన్ని మరింత పెంపొందించాయి. స్థానిక భక్తులు, ఆలయ నిర్వాహకులు, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న స్వచ్ఛంద సేవకులు ఈ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉమామహేశ్వర స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



వనపర్తి జులై 13 క్రైమ్ మిర్రర్ : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ాశ్రీఎవఅఝఓశీశ్రీవ మాత్రలను పంపిణీ చేసి సేవింపజేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పేగు పురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, బలహీనత, ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు. వీటి నివారణకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ Albendazole మాత్రలను ఉచితంగా అందజేస్తోందని వివరించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సూపర్వైజర్లు దామోదర్, లీలమ్మ, అసిస్టెంట్ రాజశేఖర్, ఆశా వర్కర్లు విద్యార్థులకు ాశ్రీఎవఅఝఓశీశ్రీవ మాత్రలను పంపిణీ చేసి సేవింపజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భద్రాసేన్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్త రామదాసు 11వ తరం వారసుడు కంచర్ల ప్రణవ్ అత్యుత్తమ ప్రతిభ



క్రైమ్ మిర్రర్ ఖమ్మం: భద్రాచల ఆలయనిర్మాత కంచర్ల గోపన్న ( భక్త రామదాసు ) పదవతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు చిన్న కుమారుడు కంచర్ల ప్రణవ్ అత్యుత్తమ ప్రతిభ చాటారు.ఎంటెక్ కోర్సు నందు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ గోల్డ్ మెడల్ అందుకున్నారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరాగపూర్ పొఫెసర్ సుమన్ చక్రవర్తి ఖరాగపూర్ ప్రస్తుత డైరెక్టర్ డాక్టర్ సుకాంత మజుందార్ భారత ప్రభుత్వంలో ఈశాన్య ప్రాంత విద్యా అభివృద్ధి (డోనర్) శాఖ గౌరవ రాష్ట్ర మంత్రి డాక్టర్ సుబ్రతో గుప్తా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సలహాదారు జగన్నాథ్ చటోపాధ్యాయ్ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ మంత్రి చేతులు మల్ల గోల్డ్ మెడల్ అందుకున్నారు.



## నర్కూడలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి- సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ పిలుపు

గండిపేట(క్రైమ్ మిర్రర్): భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని నర్కూడ గ్రామంలో వంద శాతం విజయవంతం చేయాలని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నర్కూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన గ్రామంలో పర్యటించి, ప్రజలకు, మహిళా సోదరీమణులకు, మహిళా మండలి గ్రూప్ లీడర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచిగా ప్రతి ఒక్క అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా, ఓటర్ల జాబితా తప్పుల్లేకుండా ఉండేలా ప్రతి దినం ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తానని భరోసా ఇచ్చారు. మహిళా మండలి గ్రూప్ లీడర్లు తమ గ్రూపుల్లో ఉన్న మహిళలందరికీ ఈ సమాచారాన్ని చేరవేసి అవగాహన కల్పించాలని కోరారు. నర్కూడ పాత గ్రామపంచాయతీ, నేతాజీ క్లబ్ సమీపంలో ఓటర్ల వివరాల సవరణ, నమోదుకు సంబంధించిన ఎస్ఐఆర్ ఫారమ్‌లను నింపే ప్రక్రియ కొనసాగుతోందని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకుని, తమకు సంబంధించిన ఫారమ్‌లను తప్పనిసరిగా పూర్తి చేసి సమర్పించాలని మనవి చేశారు. ప్రజలకు ఫారమ్‌లు నింపడంలో సహాయం చేయడానికి, సందేహాలను నివృత్తి చేయడానికి బూత్ లెవెల్ అధికారులు , గ్రామ పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ పాలకవర్గం, మండల ఎస్ఐఆర్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. గ్రామ ప్రజలందరూ ఈ సమాచారాన్ని తమ పొరుగువారికి, మిత్రులకు తెలియజేసి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఎస్ఐఆర్ ఫారమ్‌లను పూర్తి చేసుకునేలా పరస్పరం సహకరించుకోవాలని సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ కోరారు.

## మా గ్రామంలో అంగన్‌వాడీ భవనం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చెయ్యండి

### జిల్లా కలెక్టర్ కు ఉపసర్పంచ్ మేతరి శంకర్ వినతి.



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మండలంలోని లెంకలపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవనం, యువత కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, గ్రామ ఉప సర్పంచ్ మేతరి శంకర్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన జిల్లా కలెక్టర్ కు గ్రామంలోని సమస్యలను నేరుగా వివరించారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఉందని, అందులో దాదాపు 50 మంది చిన్నారులు ఉన్నారని తెలిపారు. అయితే కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వర్షాకాలంలోనూ, ఎండాకాలంలోనూ తగిన వసతి లేక పిల్లలు కేంద్రానికి రావడం లేదని, దీనివల్ల వారి చదువు, పోషణపై ప్రభావం పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో యువత కోసం ఓపెన్ జిమ్ సౌకర్యం కూడా లేదని, దీంతో యువకులు వ్యాయామం చేసుకునేందుకు అవకాశం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో పేర్కొన్నారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో వెంటనే కొత్త అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలని, అలాగే యువత కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని మేతరి శంకర్ కలెక్టర్‌ను కోరారు. గ్రామ ప్రజల తరపున ఈ వినతి సమర్పిస్తున్నామని, ప్రభుత్వం స్పందించి వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. పుట్టిన ఊరిపై మేతరి శంకర్ చూపే బాధ్యతపై, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. యువ నాయకుడు అంటూ అభినందించారు.


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595




అల్లం మన వంటింట్లో ఎప్పుడూ ఉండే సహజ ఔషధాల్లో ఒకటి. వంటలకు రుచి, సువాసనను అందించడమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడటంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఆయుర్వేదంలో అల్లానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఇందులో ఉండే జింజరాల్, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం పరగడుపున ఒకటి లేదా రెండు స్పూన్ల అల్లం రసాన్ని గోరువెచ్చని నీరు లేదా తేనె, నిమ్మరసంతో కలిపి తీసుకుంటే ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు లభించే అవకాశం ఉందని సూచిస్తున్నారు.

# ఉదయాన్నే 2 స్పూన్ల అల్లం రసం తాగితే ఏం జరుగుతుంది?

### జీర్ణక్రియ నుంచి రోగనిరోధక శక్తి వరకు..

అల్లం రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. భోజనానికి ముందు అల్లం రసం తీసుకోవడం వల్ల ఆకలి పెరగడంలో కూడా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సీజనల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పించడంలో దోహదపడుతుంది. అల్లంతో చేసిన టీ కూడా శ్వాసకోశ సమస్యల సమయంలో ఉపశమనాన్ని అందించవచ్చు.

### గుండె, మెదడు ఆరోగ్యానికి అల్లం మేలు



కొన్ని పరిశోధనల ప్రకారం అల్లం రసం రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడే అవకాశం ఉంది. దీంతో గుండె ఆరోగ్యానికి మద్దతు లభించవచ్చు. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో కూడా అల్లం ఉపయోగపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మరోవైపు, మెదడు పనితీరును మెరుగుపరచడం, జ్ఞాపకశక్తిని పెంపొందించడం, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా అల్లం పాత్ర ఉండొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

### మహిళలు, వృద్ధులకు ప్రత్యేక ప్రయోజనాలు

మహిళల్లో నెలసరి సమయంలో వచ్చే నొప్పులను తగ్గించడంలో అల్లం ఉపయోగపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గర్భధారణ ప్రారంభ దశలో వచ్చే మార్నింగ్ సిక్నెస్, వికారం వంటి సమస్యలకు కూడా పరిమిత మోతాదులో అల్లం ఉపశమనం కలిగించవచ్చు. వృద్ధుల్లో జ్ఞాపకశక్తికి మద్దతు ఇవ్వడం, కీళ్ల నొప్పులు, వాపు వంటి సమస్యలను తగ్గించడంలో అల్లంలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉపయోగపడే అవకాశముంది.

### అల్లం రసం ఎలా తీసుకోవాలి?

అల్లం రసాన్ని అధికంగా తీసుకోవడం మంచిది కాదు. రోజుకు ఒకటి లేదా రెండు స్పూన్లు మాత్రమే తీసుకోవాలి. నేరుగా తాగడం కంటే గోరువెచ్చని నీటిలో లేదా తేనె, నిమ్మరసంతో కలిపి ఉదయం పరగడుపున తీసుకోవడం ఉత్తమం. అల్లంలోని కొన్ని సమ్మేళనాలు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, ఇది ఏ వ్యాధికీ ప్రత్యామ్నాయ చికిత్స కాదని గుర్తుంచుకోవాలి. గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు లేదా రక్తాన్ని పలుచబరిచే మందులు వాడుతున్నవారు అల్లం రసాన్ని తరచుగా తీసుకునే ముందు తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలి. గమనిక: ఈ సమాచారం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య సమస్యలు లేదా చికిత్సకు సంబంధించిన నిర్ణయాల కోసం అర్హత కలిగిన వైద్య నిపుణులను సంప్రదించండి.

---

పల్లె కన్నీరు పెడుతోంది. మంచినీటి కోసం కన్నీరు పెడుతోంది. సాగునీటి కోసం రైతన్న కన్నీరు పెడుతున్నాడు. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరించామన్న పెద్దమనుషులు గ్రామాలకు వస్తే..చెరువులు ఎలా ఉన్నయో కనిపిస్తాయి. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం అంతా బోగస్. ఎక్కడా చెరువుల పునరుద్ధరణ జరగలేదు. జరిగితే ఇవాళ చెరువుల్లో నీటి చుక్కకూడా లేకుండా పోదు. వర్షాలు వెనక్కి పోవడంతో గ్రామాల్లో మంచినీటి సమస్యల తరుముకు వస్తోంది. పట్టణాల్లో ఇప్పుడిప్పుడే మళ్లీ ట్యాంకర్లు తిరుగుతున్నాయి. దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం వల్ల భూగకభ జలాలు వట్టి పోయాయి. తాత్కాలిక చర్యలతో ప్రభుత్వాలు ఏళ్లుగా కాలయాపన చేస్తూ వచ్చాయి. ఈ క్రమంలో ఏళ్లగా గ్రామాలు కునారిల్లుతున్నాయి. కనీస వసతులు లేవు.

# గ్రామాల అభివృద్ధి పట్టని పాలకులు !

గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. అమరావతి పేరుతో ఎపిలో గ్రామాలను పట్టించు కోవడం లేదు. బలవంతంగా రైతుల నుంచి భూములు లాక్కుంటున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పంటలు వేసుకున్న పొలాలను జెసిబిలతో దున్నుతూ రైతులను వీధుల్లో పడేస్తున్నారు. వారికి గౌరవప్రదమైన పరిహారం కూడా చెల్లించడం లేదు. చంద్రబాబు నిరంకుశ విధానాలకు ఇది పరాకాష్టగా నిలుస్తోంది. తెలంగాణో ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుద్ధరణ వంటి వాటికి ఇస్తున్న ప్రాధాన్యం గ్రామాలకు దక్కడం లేదు. దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. పర్యావరణం దెబ్బతింటోంది. మొక్కలు నాటడం లేదు. కోతులను తరమడం లేదు. భూగర్భ జలాలను పెంచే ప్రయత్నాలు సాగడం లేదు. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేని వేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి.

సర్పంచ్‌లను అందుకు బాధ్యులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యవసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే

రోడ్డురవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... తప్పు లేదు. అందుకు తగ్గట్లుగా గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయగలిగితేనే ఇది సాధ్యం అవుతుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయ రంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక

వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని స్థానిక వనరులను ఉపయోగించుకుంటే అభివృద్ధికి దోహదపడగలదు .చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఓవైపు రాష్ట్రమంతటా ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. అప్పుడప్పుడు మబ్బులే తప్ప వానలు పడటం లేదు. ఒక్కోరోజు వాతావరణం ఎండాకాలాన్ని తలపి స్తున్నది. పంటలు సాగు చేసేందుకు రైతులు వెనుకాడుతున్న పరిస్థితి కనపడుతోంది. గతేడాది కంటే ప్రస్తుతం రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గనుంది. దేశంలో పంటల సాగుపై ఎల్ నినో తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నది. ఎల్ నినో తీవ్ర రూపం దాల్చడంతో వానలు కరువయ్యాయి. మబ్బులే తప్ప చినుకు జాడలేదు. ఇప్పటివరకు రాష్ట్రంలో 21శాతం లోటు వర్షపాతం నమోదైంది. జూన్‌లో చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలుపడలేదు. జూలై సగం నెల గడుస్తున్నా వానలు ముఖం చాటేసాయి. ఈ నెలలోనూ వర్షాలు కురువకపోవచ్చనే అంచనాలను వాతావరణ శాఖ



వెల్లడించింది. ఈ నేపథ్యంలో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నది. ప్రస్తుత పరిస్థితుల్లో పంటలు వేసేందుకు రైతులు వెనుకడుగు వేస్తున్నారు. ఒకవేళ ముందుగానే పంటలు వేస్తే తర్వాత వర్షాలు కురువకపోతే పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉంటుందని రైతులు భయపడుతున్నారు. దీంతో పంటలు సాగు చేసేందుకు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. ఇదంతా కూడా గ్రామాల్లో వాననీటిని ఒడిసి పట్టకపోవడం వల్ల జరిగిన నష్టంగా గుర్తించాలి. ఇప్పటికైనా గ్రామాల్లో తాగు, సాగునీటి ప్రాజెక్టును పునరుద్ధరించడం ద్వారా అభివృద్ధికి అడుగులు వేయాలి.

---

## అక్కినేని ఫ్యామిలీలో బెస్ట్ యాక్టర్ నువ్వే.. నాగార్జునపై ఒట్టు!


అక్కినేని అఖిల్ హీరోగా నటించిన తాజా చిత్రం లెనిన్ విడుదలైన తర్వాత ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణను సొంతం చేసుకుంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళ్తుండగా, అఖిల్ నటనకు సినీ ప్రముఖుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.సోషల్ మీడియాలో ఎప్పుడూ తనదైన శైలిలో స్పందించే ఆర్జీవీ, తాజాగా లెనిన్ సినిమా చూసిన తర్వాత అఖిల్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. తన ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ.. అఖిల్.. ఇప్పుడే లెనిన్ చూశాను. సినిమా అద్భుతంగా ఉంది. అక్కినేని కుటుంబంలో నువ్వే అత్యుత్తమ నటుడివని ఇప్పుడు గ్రహించాను. నాగార్జునపై ఒట్టు! అంటూ ట్వీట్ చేశారు. ఆర్జీవీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లోనూ, అభిమానుల్లోనూ చర్చనీయాంశంగా మారాయి.అఖిల్ నటనలో కనిపించిన సహజత్వం తనను బాగా ఆకట్టుకుందని ఆర్జీవీ పేర్కొన్నారు. ముఖ్యంగా భావోద్వేగ సన్నివేశాల్లో అఖిల్ నటన ఎంతో ప్రభావవంతంగా ఉందని కొనియాడారు. ఇలాంటి బలమైన పాత్రను అఖిల్‌కు అందించిన దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరిని కూడా ఆయన అభినందించారు. ఈ ట్వీట్‌తో అఖిల్ నటనపై సోషల్ మీడియాలో ప్రశంసలు మరింత పెరిగాయి.ఇక బాక్సాఫీస్ విషయానికి వస్తే, లెనిన్ సినిమా వసూళ్లలో కూడా జోరు కొనసాగిస్తోంది. చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వెల్లడించిన వివరాల ప్రకారం, విడుదలైన తొలి రెండు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.37.2 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. హిట్ టాక్ రావడంతో థియేటర్లలో ప్రేక్షకుల స్పందన రోజురోజుకూ పెరుగుతోందని చిత్రబృందం తెలిపింది.గ్రామీణ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. మురళి కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్, మనం ఎంటర్‌ప్రైజెస్ సంయుక్తంగా నిర్మించాయి. ఎస్.ఎస్. తమన్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అఖిల్ కెరీర్‌లో 'లెనిన్' ఒక కీలక చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం సినీ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

---

## మహాభారతం చదవండి.. కల్కి పార్ట్ 2 కోసం వెయిట్ చేయండి..

### విమర్శలకు నాగ్ అశ్విన్ స్ట్రాంగ్ కౌంటర్!

పాన్ ఇండియా దర్శకుడు నాగ్ అశ్విన్ సాధారణంగా సోషల్ మీడియాలో వివాదాలకు దూరంగా ఉంటారు. అయితే తన బ్లాక్‌బస్టర్ చిత్రం కల్కి 2898 ఏడీ పై ఇటీవల వస్తున్న విమర్శలకు ఆయన తొలిసారిగా స్పందించారు. ముఖ్యంగా అఖిల్ అక్కినేని నటించిన లెనిన్ సినిమా విడుదలైన తర్వాత కర్ణుడి పాత్ర చిత్రీకరణపై సోషల్ మీడియాలో జరుగుతున్న పోలికలు, విమర్శలకు నాగ్ అశ్విన్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. జూలై 10న విడుదలైన లెనిన్ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ చిత్రంలో కన్నడ నటుడు ప్రమోద్ పంజు పోషించిన వసంత్ పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ పాత్రను ప్రశంసిస్తూ ఓ నెటిజన్ సోషల్ మీడియాలో చేసిన పోస్టులో "సిల్వర్ స్క్రీన్‌పై కర్ణుడి పాత్రను ఇలా చూపించాలి" అని పేర్కొనడంతో, కొందరు నెటిజన్లు కల్కి 2898 ఏడీ లో కర్ణుడి పాత్ర చిత్రీకరణపై విమర్శలు ప్రారంభించారు. సినిమాలో కర్ణుడిని అతిగా గ్లోరిఫై చేశారని, మహాభారతంలోని కొన్ని అంశాలకు భిన్నంగా చూపించారని సోషల్ మీడియాలో చర్చ సాగింది. ఈ విమర్శలకు స్పందించిన నాగ్ అశ్విన్ ప్రముఖ ఆర్థికవేత్త, రచయిత వివేక్ దేబ్‌రాయ్ ఆంగ్లంలో అనువదించిన మహాభారతం పుస్తకంలోని ఒక పేజీని సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో ఆయన, ఇవి ద్రోణ వధ పర్వంలో అర్జునుడితో శ్రీకృష్ణుడు చెప్పిన మాటలు. దయచేసి మహాభారతం చదవండి. ముఖ్యంగా వివేక్ దేబ్‌రాయ్ అనువాదాన్ని చదవాలని సూచిస్తున్నాను.



శ్రీకృష్ణుడు అర్జునుడి ఎదుట కర్ణుడిని ఎన్నిసార్లు ప్రశంసించాడో తెలుసుకోండి. మన చరిత్రపై నాకు ఎంతో గౌరవం ఉంది. నేను ఏం చేస్తున్నానో నాకు పూర్తిగా తెలుసు. కల్కి పార్ట్ 2 కోసం వేచి ఉండండి అంటూ పేర్కొన్నారు. నాగ్ అశ్విన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా వెయిట్ ఫర్ పార్ట్ 2 అనే వ్యాఖ్య అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తించింది. రెండో భాగంలో కర్ణుడి పాత్రకు మరింత ప్రాధాన్యం ఉండబోతుందా? మహాభారతంలోని కీలక ఘట్టాలను ఎలా తెరపై ఆవిష్కరిస్తారు? అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే కల్కి 2898 ఏడీ తొలి భాగం విజువల్స్, ప్రభాస్ నటన, యాక్షన్ సన్నివేశాలు, సంతోష్ నారాయణన్ అందించిన సంగీతంతో ప్రపంచవ్యాప్తంగా మంచి విజయాన్ని అందుకుంది. అయితే కర్ణుడి పాత్ర చిత్రీకరణపై వచ్చిన విమర్శలకు నాగ్ అశ్విన్ ఇచ్చిన సమాధానంతో ఇప్పుడు చర్చ మరింత వేడెక్కింది. దీంతో కల్కి పార్ట్ 2 పై అంచనాలు మరింత పెరిగాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆత్మకూర్ మండలంలో అంబులెన్స్ సేవల ప్రారంభం




**ఆత్మకూరు(ఎం),జూలై13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పరిధిలో మాతృదేవో భవ -- పితృదేవో భవ సంస్థ ఆధ్వర్యంలో మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కురుమేటి నవీన్ నరేందర్ ఏర్పాటు చేసిన అంబులెన్స్ సేవలను శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ హాజరై రిబ్బన్ కట్ చేసి అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఈ అంబులెన్స్ సేవ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అవసరమైన వారు 8008817283, 7288917283 నంబర్లను సంప్రదించి ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో వైద్య సహాయం అందించి ప్రాణాలను కాపాడడంలో ఈ అంబులెన్స్ సేవ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు, ఆత్మకూరు గ్రామ ఉప సర్పంచ్ మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, శివాజీ యువజన మండలి మాజీ అధ్యక్షుడు కోరే మల్లేష్,రాచమల్ల సత్తయ్య,రంగ శ్రీను, వంగ శ్రీనివాస్,నాగం యాదిరెడ్డి,నాతి స్వామి,తవిటి అచ్చయ్య, బబ్బూరి లింగం,యువజన మండలి సభ్యులు తవిటి వెంకన్న,ఎండీ అజీమ్,సూరారం రాము,కోరే అశోక్,పంజాల మధు,ఎండీ షానూర్,కదిరే నవీన్,మల్ల క్రాంతి,యాస శ్రీకాంత్,దుంపటి బాబు,యాస మురళి,కోరే మహేష్,నాతి వినయ్,గంగారాపు రాజు,జెట్ట కిరణ్,కోరే హరీష్,చేపూరి సోమేశ్వర్ సాయి,డబ్బేటి శివ, ఉగ్గె ప్రమోద్,మాద రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్లు, రీల్లు కాదు.. జిల్లా ప్రజల కరువు తీర్చండి

**బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్**



**ఆత్మకూరు(ఎం),జూలై13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లాకు ఆదివారం రోజు వచ్చిన మంత్రి వందల కోట్లతో పనులు చేస్తున్నమని సోషల్ మీడియా, పేపర్ ప్రకటనలలో ప్రచారం చేసుకుంటున్నారు.. కానీ వాస్తవానికి జిల్లా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. గంధమల్ల, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వలు ఎక్కడివి అక్కడే అన్న చందంగా ఉన్నవి. కాల్వలు పూర్తికాక, రైతులు కరువుతో గోసపడుతున్నారు. బీటీ రోడ్లు గుంతల మయమై వర్షాకాలం ప్రజలకు మరింత ఇబ్బంది కరంగా మారుతున్నాయి. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించక విద్యార్థులు హరికోశపడుతున్నారు. ఉద్యోగుల కోసం ఇంటర్వ్యూలకు వెళితే ఒరిజినల్ సర్టిఫికెట్స్ అడుగుతున్నారు. ఫీజు బకాయిలు చెల్లిస్తేనే ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇస్తామంటున్న కాలేజీల యజమాన్యం. మధ్యాహ్న భోజన (మహిళా సంఘాల) కార్మికులకు వేతనాలు ఇవ్వట్లేదు.కనీసం వారిని పట్టించుకునే నాధుడు లేడు. కోమటిరెడ్డి, బీర్ల ఒకరికొకరు మంత్రి, ముఖ్యమంత్రి అంటూ సెల్ఫ్ డబ్బాలు కొట్టుకోవడం కాదు. మీ ఉద్యోగాల ప్రమోషన్ల గోల ఆపండి.రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను నట్టేట ముంచారు. ప్రైవేట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారు. నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించండి.ఆశ వర్కర్లను పర్మినెంట్ చేస్తామని చెప్పి మోసం చేశారు. మహిళకు 2500 ఇస్తామని నయవంచన చేశారు.రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నది. ప్రభుత్వ పెద్దలు ఎందుకు పట్టించుకోవడం లేదు.వెంటనే ఎన్నికల హామీలన్నిటిని నెరవేర్చాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది అని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(సర్)ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి: బీజేపీ నాయకులు



**ఆత్మకూరు(ఎం),జూలై13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం,ముషిపట్ల, పనకబండ గ్రామాల్లో భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్(సర్) కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓల)తో సమావేశమై, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు నమోదు కావడంతో పాటు, చిరునామా మార్పులు, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరు నమోదుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే ఉపాధి, విద్య, ఇతర కారణాలతో వలస వెళ్లిన ఓటర్ల వివరాలను కూడా సేకరించి, వారి ఓటు హక్కు పరిరక్షించే విధంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు కూడా ఎన్నికల సంఘానికి పూర్తి సహకారం అందించి అవసరమైన పత్రాలను సమర్పించి సర్ ప్రక్రియను విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, పనకబండ ఉపసర్పంచ్,మండల ఉపాధ్యక్షులు రాధారం మల్లేశం, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు భీమిడి తిరుమల్ రెడ్డి, ఎస్టిఆర్ ఇన్చార్జ్ గుంటి సతీష్, సందర్శించారు.

## సింగరేణి అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది మంత్రి వివేక్ వెంకటస్వామి



**మందమర్రి టౌన్ జులై 13 క్రైమ్ మిర్రర్:** సింగరేణి సమస్త కు తలమానికం తాడిచెర్ల బ్లాక్ టు గని సింగరేణి అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ జి వి వెంకట స్వామి తెలిపారు. సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడిచెర్ల బ్లాక్ 40 సంవత్సరాలు జీవిత కాలం ఉంటుందన్నారు. దీనిలో 430 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు ఉందన్నారు. దాదాపు 300 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశాలు ఉన్నాయి అని పేర్కొన్నారు. దాదాపు 3 వేల పర్మినెంట్ ఉద్యోగాలు లభిస్తాయి అని చెప్పారు. పరోక్షంగా 50వేల మంది పైగా ఆధారపడి జీవించే అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ బ్లాక్ కోసం నాతో పాటు నా తనయుడు పెద్ద పెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎంతగానో కృషి చేశారు. మొదటినుండి సింగరేణి సంస్థ అభివృద్ధి ఏకైక లక్ష్యంగా నూతన గనులు అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించడం జరిగిందన్నారు. గత బి ఆర్ ఎస్ పాలనలో సింగరేణి కోలుకోలేని దెబ్బతీశారని సింగరేణి నిధులన్నీ సిరిసిల్ల సిద్దిపేట గజ్వేల్ కు తరలించారు అని తెలిపారు. సింగరేణి సమస్తను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి కి సంబంధించిన మిగతా మూడు గనులు సైతం కేటాయించాలని అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేంద్రాన్ని కోరుతాం అన్నారు. మందమరి ఏరియాలో గత పది సంవత్సరాల క్రితం ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేసిన కేకే 6 గని కోసం కృషి చేస్తాం పేర్కొన్నారు. సింగరేణి సమస్త పూర్వ వైభవం మా లక్ష్యం. ఈ సమస్తను తగలబెట్టాలని ఆస్తులు ధ్వంసం చేయాలని చెప్పినటువంటి ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ అని తెలిపారు. దీనిని సింగరేణి ఉద్యోగులు గమనించాలి అన్నారు. ఆ పార్టీ నాయకులను గనుల డిపార్ట్మెంట్ల వద్దకు వస్తే నిలదీయాలి మండిపడ్డారు. ప్రజల సంక్షేమం పరిశ్రమల అభివృద్ధి ఏకైక లక్ష్యంగా నిరంతరం తమ ప్రజా ప్రభుత్వం పాటుపడుతుంది అన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదలకు కృషి చేస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు సహించలేక ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయి అన్నారు.గతంలో మా తండ్రిగారు దివంగత కాక వెంకట స్వామి కార్మికుల సంక్షేమానికి ఎనలేని సేవలు చేసి నష్టాల ఊబిలో కోరుకుపోయినా సింగరేణి గట్టెక్కించారని లక్ష మంది ఉద్యోగులు రోడ్డున పడకుండా కాపాడాడనిచెప్పారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ మంజూరు చేయించారు అని చెప్పారు. ఆయన స్ఫూర్తితో నా తో పాటు నా సోదరుడు బెల్లంపల్లి ఎమ్మెల్యే జి వినోద్ నా తనయుడు ఎంపీ గడ్డ వంశీకృష్ణ పని చేస్తున్నాము అని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథరెడ్డి ,పట్టణ అధ్యక్షుడు మంద తిరుమలరెడ్డి, ఎస్-ఎస్ఎల్ జిల్లా అధ్యక్షుడు పైడిమల నర్సింగ్, మండల అధ్యక్షుడు కదారి జీవన్, సొత్తుకు సుదర్శన్, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగాల భర్తీ కోసం 15న సిపిఎం మహాధర్న

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ నాయకులు గోరింక నరసింహ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినా ఉద్యోగ ఉపాధి అవకాశాలేని పరిస్థితి ఉన్నదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో లక్షల కొద్ది ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని, బిజెపి అధికారంలో వచ్చి 12 సంవత్సరంలో అయిన హామీలు నెరవేర్చకుండా మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడం తప్ప ఉద్యోగుల భర్తీ చేయడం లేదని, ప్రతి ఏడాది ప్రభుత్వ శాఖల్లో 9,000 మంది పదవి విరమణ పొందుతుండగా, రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఇంద్ర పార్క్ దగ్గర ధర్నాకు పెద్ద సంఖ్యలో రావాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పిలుపునియ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలాపూర్ మండల కమిటీ నాయకులు దాసరి బాబు, శేఖర్ యాదవ్, వెంకన్న, మల్లికార్జున్, ప్రభాకర్, కోటేశ్వర్, కుమార్, నరసింహ, వినోద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నాదర్గుల్ డివిజన్ లోని అల్మాస్‌గూడలో వార్డు కార్యాల యం మరియు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్ ప్రక్రియ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేం దర్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన, అరు లైన ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకోవడం, అవసరమైన సవరణలు చేయించుకోవడం, అనర్హత మరియు దొంగ ఓట్లను తొలగించే ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. అదే విధంగా, అక్కడికి వచ్చిన ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసి, వాటిని సరైన వివరాలతో పూర్తిగా నింపి సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షించబడేలా, ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేలా ప్రతి ఒక్కరూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాఘవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## బీసీ బిడ్డ ఈశ్వరమ్మ యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కిడి శివచరణ్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

**వీరమళ్ళ కార్తీక్ గౌడ్**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరమళ్ళ కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలిగా నియమితులైన బీసీ బిడ్డ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బీసీ మహిళను అవమానించేలా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని, వెంటనే ఈశ్వరమ్మ యాదవ్ కి, యాదవ జాతికి, బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, అవసరమైతే జక్కిడి శివచరణ్ రెడ్డి నివాసాన్ని ముట్టడించి నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలనైనా సహించబోమని, బీసీ సమాజం ఐక్యంగా తగిన సమాధానం ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, నియోజవర్గ నాయకులు కట్కూరి శ్రీకాంత్, బీసీ యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొల్లూరు నవీన్, కిషోర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు




క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

## చదువుల్లో ఆటల్లో సమతుల్యంలో లార్డ్స్ విద్యాసంస్థల ముందంజ




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మల్లాపూర్ లార్డ్స్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భూమిజ కరాటేలో బంగారు పతకంతో వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డ్ లో స్థానం సంపాదించారు. దీనికి సహకరించినటువంటి భూమిజ తల్లిదండ్రులు అనురాధ, అంజయ్యను లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్ధాల బీరప్ప మరియు వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి వారికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఇతర రంగాలలో కూడా శిక్షణ ఇస్తూ విద్యార్థులను మానసికంగా, శారీరకంగా దృఢంగా ధైర్యంగా ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వాటిని అధిగమించే విధంగా విద్యార్థులను తయారు చేస్తున్నామని తెలిపారు. వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ లో మరియు విద్యా రంగంలో ఎంతో ప్రతిభను కనపరిచే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని దానికి ఎంతగానో కృషి చేస్తున్నామని చెప్పారు. తదుపరి డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యా విధానం ఆటల్లోనే కాదు విద్యల్లో కూడా ముందున్నామని చెప్పే విధంగా మా విద్యార్థిని భూమిజ సాధించిన విజయమే గుర్తు అని చెప్పారు. ఈ విజయానికి లార్డ్స్ డీన్ సతీష్, మల్లాపూర్ లార్డ్స్ పాఠశాల ప్రిన్సిపల్ కొండల రావు, మరియు ఇన్చార్జ్ శేఖర్, ఉపాధ్యాయ బృందం ఎంతగానో కృషి చేశారని తెలిపారు.

## 13 రోజుల బాబు కు రక్త దానం ఆపదలో ఎల్లవేళలా తోడుంటా గాలిపల్లి కుమార్

**ఆపదలో అభయహస్తం.. ఫోన్ వచ్చిన 10 నిమిషాల్లో రక్తదానం**

**అత్యవసర సమయంలో స్పందించిన గాలిపెల్లి కుమార్ కి ప్రశంసలు...**




**మంచిర్యాల, జూలై 13(క్రైమ్ మిర్రర్ ):** ఆపదలో ఉన్న వారికి వెంటనే సహాయం అందించడమే నిజమైన మానవత్వమని మరోసారి కరీంనగర్ లో నిరూపితమైంది. మంచిర్యాల జిల్లా కి చెందిన అనిత వాళ్ళ 13 రోజుల బాబు కరీంనగర్ లోని ప్లొరెడ్స్ పిల్లల హాస్పిటల్లో 13 రోజుల బాబు కి అత్యవసరంగా ఓ పాజిటివ్ ఫ్రెష్ రక్తశీ అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు గాలిపెల్లి కుమార్ ను సంప్రదించడంతో కోహెడ కి చెందిన మహిళ అఖిల కి కాల్ చేయగ తను కరీంనగర్ లో అందుబాటులో ఉండి వెంటనే స్పందించి 6 వ సారి ఓ పాజిటివ్ బ్లడ్ సకాలంలో అందజేయడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్తం,రక్త కణాలు అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. కరీంనగర్ శాశ్వత రక్తదాత కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో మనం ఎవరికీ రక్తం ఇవ్వకపోతే ఏమవుతుందిలే అనుకునే కంటే మనం కానీ, మన కుటుంబ సభ్యులు ఆపదలో ఉన్నప్పుడు ఎవరూ మనకు రక్తం ఇవ్వకపోతే ఏమవుతుంది. లే అనుకోకుండా ప్రతి ఒక్క వ్యక్తి ఆలోచించుకోవాలన్నారు. సామాజిక బాధ్యతను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. వర్షాలు కురుస్తున్న రక్తదానానికి ముందుకు వచ్చిన దాత మహిళ మూర్తి అభినందించారు. రక్తదానం చేయాలనుకునేవారు. చేసే వారు వారి వివరాలను 9959506997 నెంబర్ కి పంపించాలన్నారు.

## ఇంటింటికి తిరిగి ఇచ్చిన ఓటర్ ఫారాలను తిరిగి బీఎల్ఓలకు ఇవ్వాలని కోరినా సర్పంచ్ బీసు ధనలక్ష్మి

**ఆత్మకూరు(ఎం),జూలై13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామం ఓటర్లకు విజ్ఞప్తి చేసిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ఓటర్ ఫారాలను అందించడం జరిగింది. కానీ నింపి తిరిగి ఇవ్వవలసిన ఫారాలను ఇప్పటివరకు గ్రామంలో 75 శాతం మాత్రమే తిరిగి ఇవ్వడం జరిగినదనీ మిగతా 25 శాతం మంది వారి యొక్క ఫారాలను వారి వద్దనే ఉంచుకోవడం జరిగినందున వాటిని ఈనెల 15వ తేదీ వరకు మాత్రమే నమోదు చేసే అవకాశం కలదనీ మీ ఇంటి వద్ద ఉన్న ఫారాలను తీసుకొని గ్రామపంచాయతీలో బీఎల్ఓలకు ఇవ్వవలసినదిగా కోరుతున్నామనీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గ్రామ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.



# పిల్లల ఆరోగ్యానికి నులిపురుగుల నిర్మూలనే మార్గం

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ప్రారంభించిన కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల,జులై 13 (క్రైమ్ మిర్రర్):** నులిపురుగులను నిర్మూలించడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ఆధునిక బోధనా పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాలలో నిర్వహించిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్‌తో కలిసి కలెక్టర్ విద్యార్థులకు మాత్రలు తినిపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్నట్లు తెలిపారు. వైద్య, ఆరోగ్య, విద్య, సంక్షేమ, మున్సిపల్, గ్రామపంచాయతీ శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించా రు.నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత తగ్గడంతో పాటు పిల్లల్లో పోషకాహార లోపం నివారించబడుతుందని చెప్పారు. మానసిక, శారీరక ఎదుగుదల మెరుగై అభ్యాసన సామర్థ్యం, పాఠశాల హాజరు కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఒకటి నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటితో ఇవ్వాలని, మూడు నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర చప్పరించి తినిపించాలని సూచించారు. పరిశుభ్రమైన నీరు తాగడం, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పాదరక్షలు ధరించడం వంటి అలవాట్లు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. బహిరంగ మలవిసర్జన, మురికి చేతులు, పాదరక్షలు లేకుండా తిరగడం వల్ల నులిపురుగులు వ్యాపించి రక్తహీనత, ఆకలి మందగించడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అర్హులైన పిల్లలందరికీ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న సమీకృత శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఆధునిక బోధనా విధానాలను అవలంబించాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు నిరంతర అధ్యయనం చేస్తూ తన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేలా బోధన సాగించాలని కోరారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్, విద్యాశాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చేనేత రంగానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం..

**నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో నూతనంగా ఎన్నికైన ఆదర్శ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం (లిమిటెడ్) పాలకవర్గ సభ్యులు సోమవారం రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మైలార్‌దేవ్‌పల్లి మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్‌ను కూడా నూతన కమిటీ సభ్యులు కలిసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు పున్న కృష్ణయ్యతో పాటు ప్రముఖ నాయకులు కాశీగారి యాదగిరి, దొంత రాజులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధి కోసం నూతన కమిటీ అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. చేనేత రంగం అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పున్న నరేష్, కార్యదర్శి దోర్నాల పావని, కోశాధికారి ఏదిరే వెంకటేష్, పాలకవర్గ సభ్యులు పోగుల నరేష్, భూపతి కృష్ణ, కార్దసు రమేష్, మాసిని వనజ, గుజ్జరీ బాలమణి తదితరులు పాల్గొన్నారు.



## శివరాంపల్లి పాఠశాలలో ఘనంగా నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** పిల్లల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం చేపడుతున్న నులిపురుగుల నివారణ కార్యక్రమం శివరాంపల్లిలో విజయవంతంగా నిర్వహించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం శివరాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య అధికారులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి నులిపురుగుల నివారణ మాత్రలు ఎంతో దోహదపడ తాయని, ప్రతి ఒక్కరూ ఈ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. మాత్రలు వేసుకోవడంతో పాటు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, ముఖ్యంగా భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు నులిపురుగుల వల్ల కలిగే నష్టాలు, నివార ణోపాయాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను నాయక్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ, ఏఎన్ఎం శిల్ప, ఆశా వర్కర్ అంబిక తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి తాడిచర్ల–2 బొగ్గు బ్లాక్ కేటాయింపుపై మందమర్రిలో సంబరాలు

## సంస్థ భవిష్యత్తుకు బలమైన పునాది: జీఎం ఎన్. రాధాకృష్ణ






**మందమర్రి, జూలై 13 (క్రైమ్ మిర్రర్) :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్–సీసీఎల్)కు కేంద్ర ప్రభుత్వం తాడిచర్ల–2 బొగ్గు బ్లాక్‌ను నేరుగా కేటాయించడంపై మందమర్రి ఏరియాలో సోమవారం విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొని ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ తాడిచర్ల–2 బొగ్గు బ్లాక్ కేటాయింపు సింగరేణి చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ కేటాయింపుతో సంస్థ సుస్థిర భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడిందని తెలిపారు. రాబోయే రోజుల్లో బొగ్గు ఉత్పత్తి పెంపు, ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమానికి ఈ బ్లాక్ దోహదపడుతుందని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ బొగ్గు బ్లాక్ ద్వారా భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు సంస్థకు దీర్ఘకాలిక స్థిరత్వం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయోత్సవాల్లో భాగంగా మందమర్రి ఏరియా పరిధిలోని అన్ని గనులు, విభాగాల కార్యాలయాల్లో మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ ప్రతినిధి సరిత, డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, సీనియర్ పీఓ ఆర్. సత్యనారాయణ, జీఎం కార్యాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కుల రూపేణా అందచేసిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.....



**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్పేట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 322 మంది లబ్ధిదారులకు 3,22,37,352/- మూడు కోట్ల ఇరవై రెండు లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల యాభై రెండు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యాదవ కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, తాజా మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్ , ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ల తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 322 మంది లబ్ధిదారులకు 3,22,37,352/- మూడు కోట్ల ఇరవై రెండు లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల యాభై రెండు రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,మహిళ సోదరీమణులు మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్ఐ పాండుని సన్మానించిన మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ

**సంస్థాన్ నారాయణపురం, జూలై 13(క్రైమ్ మిర్రర్):** సంస్థాన్ నారాయణపురం మండలం సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలను చేపట్టిన సీతా పాండు ను మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు సమస్యలను తీసుకువచ్చి, శాంతి భద్రత సమస్యల పరిరక్షణ కోసం వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్ యాదవ్ తో పాటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల దామోదర్ రెడ్డి, పచ్చిపాల రాములు, ముత్యాల శ్రీనివాస్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర వస్తువులు

**రామకృష్ణాపూర్ జూలై 13 (క్రైమ్ మిర్రర్):** గోదావరిఖనికి చెందిన సామాజిక సేవకుడు మీసాల సతీష్ కుమార్ తన 40వ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సూపర్ బజార్ సెంటర్‌లో జంతు ప్రేమికుల సంఘం అధ్యక్షుడు బాబురావు కోల శ్రీనివాసుల ఆధ్వర్యంలో సోమవారం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందజేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ నెల పదిమంది పేద కుటుంబాలకు బియ్యం, ఇతర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ గుడిసెల సంధ్యారాణి, రాజ్ రమేష్ హాజరై లబ్ధిదారులకు నిత్యవసర వస్తువులను అందజేశారు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరపు సత్య వెంకట్, నిమ్మల సంతోష్ రెడ్డి, హర్ష రెడ్డి, మేడిపల్లి రోహిత్ రెడ్డి, మీసాల కళ్యాణ్ కుమార్, కుమార్, తోట మల్లేష్, గ్యాస్ శ్రీనన్న, సమ్మన్న, డోలి సారంగపాణి, రాజ్ కొమురయ్య, పెద్దపల్లి సారంగపాణి, శైలజ, రవి, సత్యనారాయణ, రాజయ్య, వెంకటి, మాతంగి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

**అపోహలను వీడి అధికారులకు సహకరించండి**

**ప్రజలకు, రాజకీయ నాయకులకు కలెక్టర్ పిలుపు**

**నియోజకవర్గం పరిధిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిబంధనల మేరకు ఎస్ఐఆర్ నిర్వహించాలని అధికారులకు ఆదేశం**



**బాలానగర్, జూలై 13 (క్రైమ్ మిర్రర్) :** ప్రజల్లో ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర పరిశీలన) ప్రక్రియపై నెలకొన్న అపోహలను నివృత్తి చేయడం, ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ సోమవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలో గాంధీ విగ్రహం సమీపంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశీలన సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రక్రియ నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ, ఓటర్ల ధృవీకరణ, అనుసరిస్తున్న విధానాలపై అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి దశను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లోనే కాకుండా రాజకీయ నాయకుల్లో కూడా కొన్ని అపోహలు, సందేహాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి అపోహలను తొలగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు అందించే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించి వారికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్హత కలిగిన ఒక్క ఓటరుకూ ఇబ్బంది కలగకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కూడా కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రజల్లో సరైన అవగాహన కల్పించడం, అపోహలను తొలగించడం, తప్పుడు ప్రచారాలకు తావివ్వకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం బూత్ స్థాయి అధికారులకు పలు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి అర్హులైన ఓటరును చేరుకోవడం, అవసరమైన సమాచారం అందించడం, ఎలాంటి వివక్ష లేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించడం, ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించడం వంటి అంశాలపై ప్రత్యేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మత్స్యకారుల కమిటీ ఉపాధ్యక్షుడు, బాలనగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజల్లో నెలకొన్న సందేహాలను తొలగిస్తూ, పారదర్శకంగా ఓటరు జాబితా సమగ్ర పరిశీలన చేపట్టాలన్న సందేశంతో జిల్లా కలెక్టర్ చేసిన ఈ పర్యటనకు స్థానికంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జూలై 13(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా పరిషత్( బాలుర) ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివారణ కార్యక్రమం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మండల వైద్యాధికారి డాక్టర్ రవీనా తో కలిసి ప్రారంభించారు. జిల్లా పరిషత్( బాలుర) ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేసి అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,12వ వార్డు సభ్యులు సింగపంగా ప్రశాంతి రమేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం గిరి, ప్రిన్సిపల్ రమాదేవి, ఏఎన్ఎంలు స్కూల్ టీచర్లు,ఆశ వర్కర్లు,తదితరులు,పాల్గొన్నారు.

## వసంత నగర్ లో ఎస్ ఐ ఆర్ పై అవగాహన శిబిరం

**హెల్ప్ డెస్క్‌ను పర్యవేక్షించిన డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస బాబు**



**కూకట్ పల్లి, జూలై 13 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం వసంత్ నగర్ డివిజన్ లోని వసంత నగర్ సొసైటీ కార్యాలయం సమీపంలో సోమవారం ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియ పై సహాయ శిబిరాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వసంత డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిలారు శ్రీనివాస బాబు పర్యవేక్షించారు. ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ, ఓటరు వివరాల నమోదును శ్రీనివాస బాబు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసంత డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిలారు శ్రీనివాస బాబు మాట్లాడుతూ డివిజన్ లో నివసిస్తున్న ప్రతి ఒక్క వ్యక్తి ఓటు నమోదు కావాలని, అదే సమయంలో స్థానికంగా కొంతకాలంగా లేని వారిని గుర్తించి, వారి ఓట్లను తొలగించాలని, ఎట్టి పరిస్థితుల్లో దొంగ ఓట్లు నమోదు చేయరాదని ఆయన బిఎల్ఓ లకు సూచించారు. ఓటర్ నమోదు ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి



**చౌటుప్పల్, జులై 13,క్రైమ్ మిర్రర్:** లింగాపూర్ తండా, మూడు చింతలపల్లి మండలం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కు చెందిన దిరావత్ స్వామి ( 34) ఈనెల 9వ తేదీ నాడు కొయ్యలగూడెంలో గల ప్రతిభ బయోటెక్ కంపెనీలో సెంట్రింగ్ పనికి వెళ్ళి, మరల ఈనెల 11వ తేదీ ఉదయం సుమారు 9 గంటలకు అదే కంపెనీ లో సెంట్రింగ్ పని కోసం వచ్చి తిరిగి పని ముగించుకొని అదేరోజు రాత్రి అందాజ సుమారు 7 గంటల ప్రాంతంలో కంపెనీ నుండి నడుచుకుంటూ కొయ్యలగూడెం బస్ స్టాప్ దగ్గరకు వస్తుండగా కొయ్యలగూడెం శివారులో ఎడమ కాలు పాదానికి పాము కరిచిందని అతనితో పాటు పనికి వెళ్లిన వారి బంధువు బిచు అను నతడు ధిరావత్ స్వామి భార్యకు ఫోన్ ద్వారా తెలిపగా వెంటనే ఆమె తన భర్తను ఆటోలో హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా ఇన్ని రోజులు అక్కడే చికిత్స పొందుతూ ఈనెల 13వ తేదీ సోమవారం ఉదయం 4:36 గంటలకు దిరావత్ స్వామి చనిపోగా పై వివరాలను తెలుపుతూ ఈ మేరకు మృతుడి భార్య దిరావత్ జ్యోతి(30) పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ తెలిపారు.

## మణికొండలో ఘనంగా నోట్ బుక్స్, పెన్సిళ్ల పంపిణీ

**ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో, విద్యార్థులే దేశ భవిష్యత్తు అనే నమ్మకంతో పేద, బడుగు, బలహీన, దళిత, మైనార్టీ వర్గాలతో పాటు సమసమాజాభివృద్ధి లక్ష్యంగా ప్రజా సేవా సమితి మరో ఉదార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రజా సేవే పరమావధిగా అకుంఠిత దీక్షతో సేవలందిస్తున్న ఈ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మణికొండ ఎంప్లాయిస్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రజా సేవా సమితి గౌరవ సలహాదారు, సీనియర్ జర్నలిస్ట్ తిప్పరాజు రమేష్ బాబు, కార్యవర్గ సభ్యులు బండి రాజేష్ కుమార్ రెడ్డి, సాగి సత్య సీతా రామరాజు, సుభాష్, సీనియర్ పాత్రికేయుడు విజయ్ కుమార్ రెడ్డి, ఈశ్వర్ రావు, శివ శంకర రావుల



సంయుక్త ఆధ్వర్యంలో అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సేవా కార్యక్రమంలో సమాజంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నాయకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు మాదిరెడ్డి పెంటా రెడ్డి, బీజేపీ మణికొండ శాఖ అధ్యక్షుడు కంకణాల శివ రామరెడ్డి, సంఘ సంస్కర్త, ఆమ్ ఆద్మీ ఫోరమ్ చైర్మన్ మాసూద్ మొహమ్మద్, ఎమ్ ఆర్ పి ఎస్ నాయకుడు కుమ్మరి సత్యనారాయణ, షేక్‌పేట్ మిత్ర బృందం సభ్యులు రేణికుంట భాస్కర్, సుధా రామకృష్ణ, సాయి, విష్ణు వీరితో పాటు విద్యావేత్తలు, మానవతావాదులు మహమ్మద్ ఇక్బాల్, షాకిర్ ఆలీ, మరియాల మల్లేష్, మనోహర్ రామారావు, వెంకట్ రెడ్డి, బబ్లూ హర్షా రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు తమ చేతుల మీదుగా వస్తువులను అందజేశారు. పేద విద్యార్థులకు ఇలాంటి విద్యా సామాగ్రిని అందించడం వల్ల వారి చదువుకు ఎంతో మేలు జరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు ప్రజా సేవా సమితికి కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత పుస్తకాలు, పెన్సిళ్లు అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. రాబోయే రోజుల్లో మరిన్ని పాఠశాలల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రకటించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు



# ఛత్రోంకి గూంజ్ కార్యక్రమంలో విద్యార్థుల సమస్యలపై గళమెత్తిన ఎన్ఎస్‌యూఐ

## విద్యార్థుల భవిష్యత్తును రక్షించేందుకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తాం

## తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ నాయకుడు గొల్ల జాన్






**కుత్బుల్లాపూర్, జూలై 13 (క్రైమ్ మిర్రర్) :** "భారత విద్యా వ్యవస్థ ఐసీయూలో ఉంది.. విద్యను కాపాడితేనే దేశ భవిష్యత్తు సురక్షితం" అంటూ విద్యార్థులతో ముఖాముఖి సమావేశం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు "ఛత్రోంకి గూంజ్" కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడీపీఎల్ ప్రాంతంలోని వైఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ నాయకుడు గొల్ల జాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, దేశ విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, పోటీ పరీక్షల నిర్వహణలో నెలకొన్న సమస్యలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత పన్నెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు పోటీ పరీక్షల్లో పదేపదే పేపర్ లీకులు చోటుచేసుకోవడం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో తీవ్రమైన జాప్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయని, వేలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని అన్నారు. ఈ పరిస్థితుల్లో కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత విషాదకరమని పేర్కొంటూ, ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీతో పాటు ఎన్ఎస్‌యూఐ, ఇండియన్ యూత్ కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఫ్రంటల్ విభాగాలు కలిసి "ఛత్రోంకి గూంజ్" ఉద్యమాన్ని కొనసాగిస్తున్నాయని తెలిపారు. విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

**ప్రధాన డిమాండ్లు:** పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, భద్రత కల్పించేలా పటిష్టమైన తనిఖీ వ్యవస్థతో బాధ్యతాయుత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి. పేపర్ లీక్ మాఫియాతో ఉన్నారని వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి. అన్ని పోటీ పరీక్షలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం ప్రతి ఏడాది ముందుగానే వార్షిక పరీక్షల క్యాలెండర్ విడుదల చేసి, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నియామక ప్రక్రియ పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాయకులు ఎం. సాయికిరణ్, సాద్విక్, ఇమ్మాన్యుయేల్, భానురెడ్డి, నవీన్, వికాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ సమావేశంలో విద్యా వ్యవస్థలో సంస్కం ీణలు, పోటీ పరీక్షల పారదర్శక నిర్వహణ, ఉద్యోగ నియామకాల వేగవంతం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. విద్యార్థుల భవిష్యత్తును రక్షించేందుకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు.



# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో డ్రగ్స్ పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 13(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో స్కూల్ పిల్లలకు డ్రగ్స్ (మాదక ద్రవ్యాలపై) అవగాహన కార్యక్రమం సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పాండు, ప్రిన్సిపల్ రమాదేవి, తల్వార్ తాత, 100 న్యూస్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ తెలుగు రచయిత్రల మహాసభ లలో జాతీయ పురస్కారం అందుకున్న ప్రముఖ కవి రచయిత డాక్టర్ బుక్కా



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ప్రముఖ కవి రచయిత నంది అవార్డు గ్రహీత డాక్టర్ బుక్కా సత్యనారాయణకు 2026 జూలై 11, 12 శని ఆదివారాలలో యుద్ధనపూడి సులోచనారాణి సభా ప్రాంగణం కేబీఎన్ కళాశాల విజయవాడ ఆవరణలో జరిగిన మూడవ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలలో రెండవ సభాస్థలి సమన్వయకర్తగా కార్యనిర్వాహక కమిటీలో ప్రధాన బాధ్యత తీసుకొని కవి సమ్మేళనాలు చక్కగా జరిపినందుకుగాను వీరికి తెలుగు సాహిత్య సేవలో నిరంతర అంకితభావంతో తదేక దీక్షతో కృషి చేస్తున్న సాహితీ తపస్వి డాక్టర్ బుక్కా సత్యనారాయణకు ఉన్న కార్యదీక్షను సృజనాత్మక నాయకత్వాన్ని హృదయపూర్వకంగా ప్రశంసిస్తూ ఈ ప్రశంసా పత్రాన్ని సగర్వంగా సమున్నతంగా జాతీయ పురస్కారాన్ని ఈ మహాసభల ప్రధాన కార్యనిర్వాక సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గుత్తికొండ సుబ్బారావు డాక్టర్ జి వి పూర్ణచందు చేతుల మీదుగా జాతీయ పురస్కారాన్ని ఘనంగా సత్కరించి ముగింపు సభలో అందజేశారు. ఈ పురస్కారాన్ని అందుకున్నందుకు గాను తెలుగు రాష్ట్రాల కవులు రచయితలు ఖమ్మం ప్రజాసంఘాల నాయకులు మహిళా సంఘం నాయకురాలు ఈ పురస్కారం పొందినందు కు గాను సత్యనారాయణ ను అభినందిస్తూ ఇంకా వీరు సాహిత్య సేవలో మంచి కార్యక్రమాలు చేపడుతూ ఇంకా ఎన్నో పురస్కారాలు తీసుకోవాలని వారిని అభినందించారు.

# ఎపెక్స్ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ లో అరుదైన కిడ్నీ ఆపరేషన్



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం :** ఖమ్మం నగరం లోని నరసింహ స్వామి టెంపుల్ రోడ్ అరుదైన ఆపరేషన్ చేసిన డాక్టర్ కె కిషోర్ కుమార్ బాలాజీ నగర్ ఎపెక్స్ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ కి వైద్యం కోసం శ్రీ మతి మైలవరపు విజ్జేశ్వరి, వయసు :30 సం,, మహిళ ఔ/రా మురళి జీలూగు మిల్లి గ్రామము జీలూగు మిల్లి మండలం, ఏలూరి జిల్లా. తేదీ: 10-07-2026 గురువారం రోజున డాక్టర్ కె .కిషోర్ కుమార్ రెడ్డి గారిని సంప్రదించగా పరీక్షలు నిర్వహించి, వారికీ అరుదైన కిడ్నీ జబ్బు ఉన్నది అని కిడ్నీలో రాయి కూడా ఉన్నది అని తెలుపగా వారు డాక్టర్ గారి సలహా మేరకు హాస్పిటల్ లో అడ్మిట్ అయినారు. 11వ తేదీన వారికీ శస్త్ర చికిత్స(ఆపరేషన్) చేసి కిడ్నీ లో ఉన్న రాయిని (సుమారు 800 గ్రాముల) తీసినారు. వారు గత 8-10 సం,,రాలుగా మందులు వాడుతున్నారు. ఆపరేషన్ సక్సెస్ అయినది. పేషెంట్ రికవరీ అవుతుంది . ఈ కార్యక్రమంలో డాక్టర్ ముకుంద బర్మా (న్యూరాలోజిస్ట్ డాక్టర్ ఆర్. లలిత (గైనాకాలోజిస్ట్ ) డాక్టర్ దినేష్ కుమార్ రెడ్డి (గ్యాస్ట్రో ఎంట్రోలాజిస్ట్ ) డాక్టర్ రాకేష్ (జనరల్ ఫీసిశియన్ ) డాక్టర్ శివ రామ్ రెడ్డి (ఆర్థోపెడిక్ సర్జన్ ) తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ, నెక్నంపూర్‌లో ముమ్మరంగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అందుకు ఓటర్ల జాబితాలో తమ వివరాలను సరిచూసుకోవడం ఎంతో అవసరమని ప్రముఖ నాయకులు తెలిపారు. మణికొండ, నెక్నంపూర్ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం గత వారం రోజులుగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఓటర్ జాబితా సవరణ) సహాయ సహకారాల కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం శివాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా అందే లక్ష్మణ్ రావు, సుమనలినిలు ఓటర్లకు సంపూర్ణ సహకారాన్ని అందించారు. కేంద్రానికి వచ్చిన ప్రజల దరఖాస్తు ఫారాలను స్వయంగా పూరించడం, 2002 నాటి వారి లేదా వారి కుటుంబ సభ్యుల ఓటు వివరాలను సేకరించి ఇవ్వడం, అలాగే స్థానిక బూత్ లెవెల్ అధికారుల వివరాలను అందించి ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సేవా కార్యక్రమంలో స్థానిక నాయకులు గుట్టమీది నరేందర్, సంగం శ్రీకాంత్, జై రామ్, రవి, ముత్యాలు, భరత్, రఘు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. అలాగే 72వ బూత్ లెవెల్ అధికారి శ్రీనివాస్ గౌడ్, 60వ బూత్ లెవెల్ అధికారి కాల్వ రాజులు కూడా హాజరై తమ వంతు సహకారాన్ని అందించారు. మంగళవారం రోజున కూడా ఇదే శివాజీ నగర్ కమ్యూనిటీ హాలులో ఓటర్ల వివరాల మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కావున మణికొండ, నెక్నంపూర్ పరిధిలోని స్థానిక ప్రజలు, యువత ఈ అవకాశాన్ని స్పందించి, తమ ఓటు వివరాలను సరిచూసుకొని ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రోడ్డుకు ఇరు ప్రక్కల ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నారాయణపురం నుండి జనగాం వెళ్లే దారిలో మూలమలుపున చెట్లు ప్రమాదకరంగా ఉండడంవల్ల నిత్యం రద్దీగా ఉండే జనగాం నారాయణపురం రోడ్డు వాహనదారులకు ఇబ్బందిగా మారుతుందని తెలుసుకొని అట్టి చెట్లను తొలగిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, 1వ వార్డ్ సభ్యులు బల్గూరి శివ, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్తిపెల్లి యాదయ్య,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్, క్రైమ్ రిపోర్టర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, కడారి యశ్వంత్ యాదవ్, కారోబార్ పున్నం యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# నేలకొండపల్లి డివైఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక

## మండల అధ్యక్ష కార్యదర్శిలు గా రసాల నవీన్, లోడుగు శ్రీను ఎన్నిక

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో డివైఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాస్త్రాల నవీన్, కార్యదర్శిగా లోడుగు శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ యువత సమస్యల పరిష్కారానికి డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. నిరుద్యోగం, విద్య, ఉపాధి అవకాశాలు, యువత హక్కుల కోసం రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. యువతను సంఘటితం చేస్తూ గ్రామస్థాయి నుంచి డివైఎఫ్ఐ కార్యక్రమాలను విస్తరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ యువతకు అండగా నిలిచే విధంగా నూతన కమిటీ పనిచేస్తుందని చెప్పారు. మొత్తం 15 మందితో నూతన మండల కమిటీ ఏర్పడిందని, రాబోయే రోజుల్లో సభ్యులందరి సహకారంతో డివైఎఫ్ఐ మండల కమిటీ మరింత చురుకుగా పనిచేస్తుందని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులుగా కనతాల వెంకటేశ్వర్లు, రాయపాటి సిద్ధు,పొట్ల నగేష్, సహాయ కార్యదర్శులుగా దేగల హరి, మేగడ వీరబాబు, షేక్ జానీ, మండల కమిటీ సభ్యులుగా టీ ప్రవీణ్ బి.వెంకటేశ్వర్లు, వీరబాబు, సూర్యనారాయణ, భరత్ బొడ్డు నాగార్జున్ నూతనంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, ప్రజా సంఘాల నాయకులు కేవీ రెడ్డి గారు, డివిజన్ అధ్యక్షురాలు భూక్య వనజ, డివైఎఫ్ఐ మాజీ సీనియర్ నాయకుల ఎలమద్ది లెనిన్ డివిజన్ కమిటీ సభ్యులు నాగరాజు పాల్గొని నూతన కమిటీని అభినందించారు.






# 15 రోజుల్లో అర్హులందరికీ అక్రిడిటేషన్ లు





**ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు,**

**ఇతర సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం...**

**టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర స్పందన**

**జర్నలిస్టుల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట టీడబ్ల్యూజేఎఫ్ భారీ ఆందోళన**

**15న సమాచార భవన్ ఎదుట ఆందోళనకూ తరలాలి : టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పెండింగ్ లో ఉన్న అక్రిడిటేషన్ లు 15 రోజుల్లో ఇస్తామని, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర హామీ టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు ఇచ్చారు. ఈ మేరకు జిల్లా సమాచారశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - 2843) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వందమంది వరకూ జర్నలిస్టులు గంట సేపటికి పైగా ఆందోళన నిర్వహించారు.

**జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కరించే వరకూ పోరాటం : టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**

జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కరించే వరకూ పోరాటం నిర్వహిస్తామని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 15న హైదరాబాద్ లోని సమాచార శాఖ కమిషనరేట్ వద్ద నిర్వహించే ఆందోళనకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావలసిందిగా పిలుపునిచ్చారు. చాలీచాలని వేతనాలతో.. ఆర్థిక ఇబ్బందుల నడుమ కిరాయి ఇండ్లలో జీవిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వాలు హామీ ఇస్తున్నాయే తప్ప.. ఆచరణలో పెట్టడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకూ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులకు సరిపడా అక్రిడిటేషన్ల ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం వివిధ సర్టిఫికెట్ల పేరుతో రకరకాల కొర్రీలు పెట్టుతుండడం వల్ల అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ లకు దూరమవుతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రాలు, మున్సిపల్ సెంటర్లలో పని చేస్తున్న బీట్ రిపోర్టర్లందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వాసాగర్, సహాయ కార్యదర్శి కొత్త యాకేష్, టీబీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుకొండ రవికిరణ్, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, తురగ రాఘవేంద్రమూర్తి, స్టేట్, జిల్లా కమిటీ సభ్యులు చీనేని బాలకృష్ణ, సంతోష్ చక్రవర్తి, నలుబోల మధు శ్రీ, షేక్ జానీ పాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పుల రాంబాబు, గణేష్, గంగాధర్, నాగిరెడ్డి, అంజయ్య, బంకా వెంకటేశ్వర్లు, నాయకులు యాస లక్ష్మారెడ్డి, బండి కుమార్, పత్తి శ్రీనివాస్, అశోక్, రామకృష్ణనాయక్, అంజద్, శరత్, అర్షద్, ఫయాజ్, యూసుఫ్, జకీర్, గోపీ కృష్ణ, అశోక్ రెడ్డి, వీసారపు అంజయ్య, ఉపేందర్, కె.కిరణ్, గోపీ, షకీల్, సునీత, నాగలక్ష్మి, చంద్రశేఖర్, ధనాలకోట రవికుమార్, జావీద్, వీరారెడ్డి, కె వెంకటేశ్వర్లు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ గ్రీవెన్స్ డేతో బాధితులకు సత్వర న్యాయం.

### ప్రజల సమస్యల పరిష్కారానికై జిల్లా పోలీస్

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన, పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుంచి వచ్చిన, 28 మంది బాధితులు భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, ఆర్థిక లావాదేవీలు, సివిల్ వివాదాలు, దర్యాప్తు పురోగతికి సంబంధించిన అంశాలపై, తమ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ పవార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రతి బాధితుడి సమస్యను విన్న ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కేసుల ప్రస్తుత స్థితిని తెలుసుకున్నారు. చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, నిర్దిష్ట కాలవ్యవధిలో ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై పురోగతిని పర్యవేక్షిస్తూ బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు సత్వర, పారదర్శక, బాధ్యతాయుత పోలీసింగ్ అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, పోలీస్ గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.

## ఐడీపీఎల్ ఎక్స్ రోడ్స్‌లో గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి

**మృతుడి వివరాలు, ప్రమాదానికి కారణమైన వాహనం కోసం పోలీసులు గాలింపు**



**బాలానగర్, జూలై 13 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల ఐడీపీఎల్ ఎక్స్ రోడ్స్ వద్ద జూలై 12, 2026 తెల్లవారుజామున సుమారు 5:30 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న బాలానగర్ పోలీసులు, క్షతగాత్రుడిని వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు వెల్లడించారు. అలాగే ప్రమాదానికి కారణమైన వాహనం ఏదనే విషయమూ ఇంకా నిర్ధారణ కాలేదని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలిలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ, ప్రమాదానికి కారణమైన వాహనం, దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు ప్రత్యేకంగా విచారణ చేపడుతున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా ప్రమాదానికి సంబంధించిన సమాచారం ఉన్న వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఆర్‌జీఐఏ పరిధిలో ప్రైవేట్ పాఠశాలల్లో ముమ్మరంగా ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** పాఠశాల విద్యార్థుల భద్రత, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణే లక్ష్యంగా ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను ట్రాఫిక్ పోలీసులు సందర్శించి, అక్కడ ఉన్న వసతులు, భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల సందర్భంగా ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పీఎస్ ఎస్హెచ్ఓ ప్రమోద్ కుమార్ బి ఆధ్వర్యంలో పోలీసులు ముఖ్యంగా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పాఠశాలల వద్ద వాహనాల పార్కింగ్‌కు తగినంత స్థలం అందుబాటులో ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. విద్యార్థుల రక్షణకు సంబంధించి పాఠశాల యాజమాన్యాలు తీసుకున్న భద్రతా చర్యలను తనిఖీ చేశారు. స్కూల్ బస్సుల పార్కింగ్ ఏర్పాటు పాఠశాల ఆవరణలోనే ఉందా, లేక బయట రోడ్లపై పార్క్ చేస్తున్నారా అనే విషయాన్ని నిశితంగా గమనించారు. పాఠశాలల పరిసర ప్రాంతాలలో రోజువారీగా ఏర్పడుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను అంచనా వేశారు. తనిఖీల అనంతరం పాఠశాల యాజమాన్యాలకు ట్రాఫిక్ పోలీసులు పలు కీలక సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా పాఠశాలలు ప్రారంభమయ్యే సమయాల్లో, అలాగే ముగిసే సమయాల్లో (స్కూల్ అవర్స్) రోడ్లపై ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల రాకపోకలు సజావుగా, అత్యంత సురక్షితంగా జరిగేలా యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు మరియు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ ప్రమోద్ కుమార్ స్పష్టం చేశారు.----

## బోనాల పండుగ ఏర్పాట్లపై జీహెచ్‌ఎంసీ ముమ్మర తనిఖీలు

### ఉప్పుగూడ, చాంద్రాయణగుట్టల్లో అధికారుల పర్యటన




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** త్వరలో ప్రారంభం కానున్న చారిత్రాత్మక ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకుని జీహెచ్‌ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ నేతృత్వంలోని బృందం సోమవారం ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. జోనల్ కమిషనర్‌తో పాటు జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు, వివిధ లైన్ డిపార్ట్‌మెంట్స్ (విద్యుత్, జలమండలి తదితర శాఖల) అధికారులు ఈ సంయుక్త తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఉప్పుగూడ, జంగమ్మెట్, చాంద్రాయణగుట్ట పరిధిలోని ముఖ్య ప్రాంతాలతో పాటు రాజేంద్రనగర్ సర్కిల్‌లోని పలు కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను జోనల్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశించారు. దేవాలయాల పరిసర ప్రాంతాలలో, వీధుల్లో చెత్తాచెదారం లేకుండా నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టడం, ఊరేగింపులు సాగే మార్గాల్లో గుంతలను పూడ్చడం, రోడ్లను పునరుద్ధరించడం, వీధి దీపాలు (స్ట్రీట్ లైట్స్) సక్రమంగా వెలిగేలా చూడటం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ లీకేజీల సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం, పండుగను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఒకరికొకరు సమన్వయంతో పనిచేయాలని జెడ్సీ సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. స్థానిక కాలనీల ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రతి ఓటరు ఫారాలను నింపి బీఎల్వోలకు అందజేయాలి

### కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మణికొండ మున్సిపల్ డివిజన్ పరిధిలోని మణికొండ చైతన్య కాలనీలో సోమవారం ఓటర్లకు అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియమించిన బూత్ లెవెల్ ఏజెంట్లతో కలిసి నాయకులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన ఫారాలను ఓటర్లు తప్పనిసరిగా, పూర్తిగా నింపి సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఎటువంటి తప్పులు లేకుండా, సక్రమంగా నమోదై ఉండేందుకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని నాయకులు స్పష్టం చేశారు. ప్రతి ఒక్క ఓటరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ ఓటు వివరాలను సరిచూసుకొని, ధృవీకరించుకోవాలని కోరారు. ఓటు నమోదు లేదా సవరణలపై ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా స్థానిక బీఎల్వోలను గానీ, లేదా కాంగ్రెస్ పార్టీ నియమించిన బీఎల్ఏలను గానీ సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణ రెడ్డి, బుద్ధోలు శ్రీరామ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శ్రవణ్ కుమార్, పుల్లారావు, శివగంగ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలు కేటాయించాలి

### కోదండరాంకు మంచర్ల శ్రీనివాస్ వినతి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ ఉద్యమకారుడు మంచర్ల శ్రీనివాస్, కే.కే. కమిటీ సభ్యుడు, ప్రొఫెసర్ కోదండరాంకు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లోని అమరజ్యోతి కార్యాలయంలో కే. కేశవరావు అధ్యక్షతన రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల తెలంగాణ ఉద్యమకారుల ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచర్ల శ్రీనివాస్ కమిటీ సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో సంవత్సరాల పాటు ఉద్యమకారులు తమ సమయాన్ని, శ్రమను, జీవితాలను అంకితం చేశారని గుర్తుచేశారు. స్వరాష్ట్రం ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడిచినా, ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అనేక మంది ఇప్పటికీ ప్రభుత్వ గుర్తింపునకు, సంక్షేమ ఫలితాలకు దూరంగానే ఉండిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శంషాబాద్ మండలంలోని ఉద్యమకారులందరినీ తక్షణమే గుర్తించి, ఒక్కొక్కరికి 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించడం ద్వారా ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ అర్హులైన ఉద్యమకారుల అంశాన్ని ప్రత్యేకంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారికి తగిన న్యాయం జరిగేలా చొరవ చూపాలని కోదండరాంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నగండు రాజేందర్, సాలివేంద్రి వెంకట్ రెడ్డి, వీరమల్ల హన్మంత్ ముదిరాజ్, ఆర్.కే.తో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని మద్దతు తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 మంగళవారం 14-7-2026

# సింగరేణిని, తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న కాంగ్రెస్, బిజెపిలు: బిఆర్ఎస్ ధ్వజం

### డిల్లీ టు గల్లీ మూడు పార్టీల మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయం: ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

### కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి సింగరేణికి చేసిందేమీ లేదు, ఐదు మైన్ల ఈసీ పర్మిషన్లు తేవాలి: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటి సింగరేణి సంస్థను, ఇక్కడి జల వనరులను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి నిలువునా ముంచుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా విమర్శించింది. సోమవారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టిన "సింగరేణి భరోసా యాత్ర"ను ఒక డ్రామాగా వారు కొట్టిపారేశారు.

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ :** పోలవరం వర్సెస్ కాళేశ్వరం: ఏపీలో ఎన్నో ఏళ్లుగా కడుతున్న పోలవరం ప్రాజెక్టు డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయినా అక్కడి నేతలు తమ ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడరని, కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి దాదాపు 90 వేల కోట్లతో కట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరాన్ని రోజూ తిడుతూ అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు ఎత్తడానికి గేట్లు మూయాల్సిన అవసరం లేదని తెలిసినా దొంగ సాకులు చెప్తున్నారన్నారు.

**గుజరాత్‌కు ఒక న్యాయం - సింగరేణికి ఒక న్యాయమా?:** గుజరాత్ మైనింగ్ కార్పొరేషన్ కి కావాల్సిన మైన్లను నామినేషన్ పద్ధతిలో కేంద్రం ఇస్తున్నప్పుడు, తెలంగాణ బిడ్డగా బొగ్గు గనుల శాఖ మంత్రి అయిన కిషన్ రెడ్డి సింగరేణికి నామినేషన్ పద్ధతిలో కోల్ బ్లాక్స్ ఎందుకు సాధించలేకపోతున్నారని ప్రశ్నించారు.

**లాభాల సంస్థను అప్పుల పాలు చేశారు:** కేసీఆర్ ప్రభుత్వం సింగరేణిని 3,200 కోట్ల లాభాలతో అప్పగిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులన్నీ మళ్లించి, చివరికి 4,300 కోట్లు ఓవర్ డ్రాఫ్ట్ చేసి అప్పుల పాలు చేసిందని ధ్వజమెత్తారు. 40 లక్షల టన్నుల బొగ్గు మాయంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

**తక్షణ డిమాండ్ - ఐదు మైన్లకు ఈసీ క్లియరెన్స్:** సింగరేణి పరిధిలోని గోలేటి ఓపెన్ కాస్ట్, మదారం ఓపెన్ కాస్ట్, కేకే ఓసీ (మందమర్రి), పూసపల్లి (ఇల్లందు), మణుగూరు ఓపెన్ కాస్ట్ మైన్లు ఈసీ పరిమితుల్లో ఉన్నాయని, కిషన్ రెడ్డి చొరవ తీసుకుని వీటికి పర్యావరణ అనుమతులు తేవాలని డిమాండ్ చేశారు. దీనికోసం ఢిల్లీలో బిఆర్ఎస్ ఎంపీలు కలిసి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

**ఐటీ మినహాయింపు:** ప్రాణాలకు తెగించి భూగర్భంలో పనిచేసే బొగ్గు గని కార్మికులకు ఆదాయపు పన్ను (×అషీవవ ఖఇ) రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ :** మూడు పార్టీల మిలాఖత్ (మ్యాచ్ ఫిక్సింగ్): బిఆర్ఎస్ పార్టీని అంతమొందించడమే లక్ష్యంగా అటు బిజెపి, ఇటు కాంగ్రెస్, అటు ఎంఐఎం మూడు పార్టీలు లోపాయికారీగా చేతులు కలిపాయని ఆరోపించారు. ఒకరిపై ఒకరు పైకి విమర్శలు చేసుకుంటూ లోపల మాత్రం బిఆర్ఎస్ ను దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పేరు చెప్తేనే ఈ మూడు పార్టీలకు వెన్నులో వణుకు పుడుతోందని ఎద్దేవా చేశారు.

**రైతాంగం పట్ల నిర్లక్ష్యం:** జూలై 15 వస్తున్నా రాష్ట్రంలో వర్షాలు లేక, 6% కూడా నాట్లు పడక రైతులు అల్లాడుతుంటే కాంగ్రెస్, బిజెపి నేతలకు పట్టడం లేదని, కేవలం బిఆర్ఎస్ మాత్రమే రైతుల కోసం కొట్లాడుతోందని స్పష్టం చేశారు.

**బొగ్గు గనుల చట్టం-2015 ఒక కుట్ర:** బిజెపి ప్రభుత్వం 2015లో తెచ్చిన బొగ్గు గనుల చట్టం ద్వారా దేశ వనరులను అదాని, అంబానీ లాంటి గుజరాత్ పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తున్నారని, ఆనాడు హైదరాబాద్‌లో వేలం పాటలు జరుగుతుంటే భట్టి విక్రమార్క, కిషన్ రెడ్డి కలిసి అంపైరింగ్ చేశారని ఆరోపించారు. హరీష్ రావు గారు సింగరేణి అక్రమాలపై గళం విప్పిన తర్వాతే కిషన్ రెడ్డికి 'భరోసా యాత్ర' గుర్తొచ్చిందన్నారు. కారుణ్య నియామకాలపై కాంగ్రెస్ వేధింపులు: కేసీఆర్ గారు 16,500 మంది కార్మిక వారసులకు ఉద్యోగాలిస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ ఎంక్వైరీల పేరుతో, మెడికల్ బోర్డులను ఆపేస్తూ తీవ్రంగా హింసిస్తోందని మండిపడ్డారు. డయాలసిస్ బ్యాగు పట్టుకుని తిరుగుతున్న కార్మికుడికి కూడా మెడికల్ అన్-ఫిట్ సర్టిఫికెట్ ఇవ్వని దుర్మార్గపు పాలన ఇదన్నారు. హైవేల మాటున వేల కోట్ల కుంభకోణం: నేషనల్ హైవేల (సూర్యాపేట-ఖమ్మం, కోదాడ-ఖమ్మం తదితర) కాంట్రాక్టులన్నీ బిజెపికి బ్యాక్‌బోన్‌గా ఉన్న అదాని లేదా మెగా కృష్ణా రెడ్డిలకే ఇస్తూ వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.

**సీతారామ ప్రాజెక్టు క్రెడిట్ కేసీఆర్ దే:** ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు కాలువలు తవ్వి, పంపులు పెట్టింది 90% కేసీఆర్ గారేనని, కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో ఒక్క రూపాయి ఇవ్వకుండా ఆ పంపులు ఆన్ చేసి నెత్తిన నీళ్లు చల్లుకుంటూ పూల డ్రామాలు ఆడుతోందని దుయ్యబట్టారు.

తెలంగాణ హక్కుల కోసం, సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్ లోపల, బయట బిఆర్ఎస్ పార్టీ 100% వెనక్కి తగ్గకుండా పోరాటం చేస్తుందని, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాల మెడలు వంచుతుందని నేతలు స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మండల, నగర పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, బొమ్మెర్ల వరప్రసాద్, మరియు ముఖ్య నాయకులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, లక్కినేని సురేందర్, భూక్యా దళ్ సింగ్ నాయక్, తాజుద్దీన్, గుండ్లపల్లి శేషగిరిరావు, లింగనబోయిన సతీష్, యలమద్ది రవి, మహమ్మద్ రఫీ, బలుసు మురళీకృష్ణ, నెమలికొండ వంశీ, ఈదుల రాజేష్ ఢ తదితరులు పాల్గొన్నారు.



## నార్సింగిలో ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

### విద్యార్థులకు మాత్రల పంపిణీ

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నార్సింగి పరిధిలోని పలు విద్యాసంస్థల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ (అల్బెండజోల్) మాత్రలను పంపిణీ చేశారు. నార్సింగి ప్రైమరీ స్కూల్, నార్సింగి హైస్కూల్, స్థానిక సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నందు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాలబాలికలకు ఈ మాత్రలను వేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్యా రాణి, డి.పి.ఎమ్.ఓ ఆఫీసర్ లింగా నాయక్, సూపర్వైజర్ అమితుల్లా ఆజంలు పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. పిల్లల్లో రక్తహీనతను నివారించడానికి, వారు ఆరోగ్యంగా ఎదగడానికి ఈ నులిపురుగుల నివారణ మాత్రలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అలాగే పరిశుభ్రమైన ఆహారం, సురక్షితమైన తాగునీటిని తీసుకోవడం ద్వారా నులిపురుగుల సమస్యను పూర్తిగా నివారించవచ్చని బాలబాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. సుదర్శన్ రెడ్డి, నార్సింగి హైస్కూల్ ప్రిన్సిపల్ రామేశ్వరి గౌడ్, నార్సింగి మాజీ ఎంపీటీసీ జల్లి సాయిరాం ముదిరాజ్, హెల్త్ అసిస్టెంట్ జయమ్మ, ఆశా వర్కర్ లతా, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఇందిరా భవన్‌లో మూడో రోజు విజయవంతంగా కొనసాగిన ఏఐసీసీ నేషనల్ టాలెంట్ హంట్




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన నాయకత్వాన్ని, మీడియా ప్రతినిధులను తీర్చిదిద్దే లక్ష్యంతో హైదరాబాద్‌లోని ఇందిరా భవన్‌లో నిర్వహిస్తున్న 'ఏఐసీసీ నేషనల్ టాలెంట్ హంట్' కార్యక్రమం మూడో రోజు కూడా విజయవంతంగా కొనసాగింది. పార్టీకి క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు బలమైన గొంతుకలుగా నిలిచే ప్రతినిధులు, పరిశోధనా బృంద సభ్యులు, ప్రచార సమన్వయకర్తలను గుర్తించి, వారికి తగిన అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఈ ఎంపిక ప్రక్రియ సాగుతోంది. ఈ ప్రత్యేక ఎంపిక ప్రక్రియలో ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ చిత్ర, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) మీడియా, కమ్యూనికేషన్స్ విభాగం చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి పాల్గొని అభ్యర్థులను నేరుగా ఇంటర్వ్యూ చేశారు. వారితో పాటు జోనల్ కోఆర్డినేటర్లు వాసిరెడ్డి నరేష్, గీతా ఐనాల, కర్ల ఉజ్వల్ రెడ్డి, బద్దం ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ హంట్‌లో అభ్యర్థుల ఎంపిక కేవలం చదువుకే పరిమితం కాకుండా, విభిన్న కోణాల్లో సాగింది. అభ్యర్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు (వాక్చాతుర్యం), వర్తమాన రాజకీయ అంశాలపై ఉన్న అవగాహన, ప్రజా సమస్యలపై స్పందించే తీరు, విశ్లేషణ, మీడియా నిర్వహణ సామర్థ్యం, పరిశోధనా దృష్టి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలపై ఉన్న పట్టు వంటి కీలక అంశాలను నిర్వాహకులు సమగ్రంగా పరిశీలించారు. అభ్యర్థుల ప్రతిభ, అర్హతలు మరియు వారి ఆసక్తులను బట్టి ప్రధానంగా మూడు విభాగాల్లో బాధ్యతలు అప్పగించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. స్పోక్స్‌పర్సన్స్ పార్టీ గొంతుకను మీడియా వేదికలపై బలంగా వినిపించేందుకు. రీసెర్చ్ టీమ్ సభ్యులు వివిధ అంశాలపై లోతైన అధ్యయనం, గణాంకాలను సేకరించేందుకు, పబ్లిసిటీ కోఆర్డినేటర్లు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే ప్రచార విభాగానికి ఈ టాలెంట్ హంట్ కార్యక్రమానికి యువతతో పాటు పార్టీ కార్యకర్తలు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. పార్టీలో సమర్థవంతమైన, చదువుకున్న నవతరం నాయకత్వాన్ని ప్రోత్సహించడానికి మరియు రాబోయే రోజుల్లో మీడియా వేదికలపై పార్టీ వాదనను మరింత పటిష్టంగా ఉంచడానికి ఈ కార్యక్రమం ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని టీపీసీసీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా ప్రారంభమైన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా సోమవారం ఉదయం 9 గంటలకు జిల్లా స్థాయి సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. పరివర్తనాత్మక తరగతి గది పద్ధతుల ద్వారా నాణ్యమైన అభ్యసనం కోసం సమగ్ర ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి కోర్సు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించిన మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దేశ భవిష్యత్ నిర్మాతలు. సమాజం పట్ల అవగాహన ఉన్న ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత మీపైనే ఉంది. కాబట్టి ఉపాధ్యాయులంతా ఈ శిక్షణా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, సరికొత్త బోధనా పద్ధతులను నేర్చుకోవాలి. వాటిని తరగతి గదుల్లో అన్వయించి భావి భారత పౌరులను ఉత్తమంగా తీర్చిదిద్దాలి అని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ విద్యాశాఖ ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను పెంపొందించేందుకు అందిస్తున్న ఇలాంటి నాణ్యమైన శిక్షణా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభమైన ఈ జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం జూలై 15 వరకు మూడు రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగనుంది. ఈ శిక్షణలో చేవెళ్ల, మొయినాబాద్, గండిపేట, శంకరపల్లి, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.పి జి. వెంకటేశ్వర్లు, డి.ఆర్.పిలు మహీపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రమాదేవి, శ్రీశైలం, కరుణాకర్ పాల్గొని ఉపాధ్యాయులకు వివిధ బోధనాంశాలపై దిశానిర్దేశం చేశారు. తరగతి గదిలో విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా డిజిటల్ పరివర్తనాత్మక పద్ధతుల్లో బోధించడంపై ఈ మూడు రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 13(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులు రాసాల కార్తీక్ 44000/-, జక్కడి క్రాంతి రెడ్డి 25000/-, దాసరి దశరథమ్మ 26000/- రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందె యాదయ్య, ఉప్పల రాజయ్య, బోయిని శంకరయ్య, చిలువేరు పాల అంజయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, బొడ్డుపల్లి లోకనాథం తదితరులు పాల్గొన్నారు

## ఏఐవైఎఫ్ రఘునాథపాలెం మండల నూతన కార్యదర్శిగా కంచం.గోపిచంద్, అధ్యక్షుడిగా గుండ్ల.అశోక్ లు ఏకగ్రీవంగా ఎన్నిక.

### ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా భానోత్.పవన్ లు.

వి.వెంకటాయపాలెం రజబ్ అలీ భవన్ నందు జరిగిన ఏఐవైఎఫ్ మండల మహాసభలో 16 మందితో నూతన మండల కౌన్సిల్ సభ్యుల ఎన్నిక.

ప్రకటించిన ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల.రమేష్.

యువత సమస్యలపై పోరాడి,మండలంలో ఏఐవైఎఫ్ బలోపేతం కోసం కృషి చేస్తాం

ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుండ్ల.అశోక్, కంచం.గోపిచంద్ లు వెల్లడి.




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్)రఘునాథపాలెం మండల నూతన కార్యదర్శిగా కంచం.గోపిచంద్, అధ్యక్షుడిగా గుండ్ల.అశోక్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా భానోత్.పవన్ లను వి.వెంకటాయపాలెం గ్రామంలో రజబ్ అలీ భవన్ నందు జరిగిన ఏఐవైఎఫ్ మండల మహాసభలో 16 మందితో నూతన మండల కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల.రమేష్ ప్రకటించాడు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల నూతన కార్యదర్శిగా కంచం.గోపిచంద్, అధ్యక్షుడిగా గుండ్ల. అశోక్‌లు మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన, ప్రజా వ్యతిరేక విధానాలపై యువత, నిరుద్యోగుల సమస్యలపై పోరాటాలు నిర్వహించి మండలంలో ఏఐవైఎఫ్ బలోపేతం కోసం కృషి చేస్తాం అన్ని వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు పలువురు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. నూతన మండల సహాయ కార్యదర్శులుగా మధు, చేబ్రోలు. వెంకటేష్, వంగర. విఘ్నేష్, భానిత్. వస్త్రం, సహాయ కార్యదర్శులుగా భుక్య.వరుణ్, షేక్.జానీ, మూడ్.నాగేశ్వరరావు, కాన్సిల్ సభ్యులుగా టి.సాయితేజ, భుక్య.జయప్రకాష్, రావెళ్ళ హేస్వంత, చంద్ర.భార్గవ్, కంచం.లింగస్వామి ఎన్నిఅక్యారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.